

# భారతీయ జనతా పార్టీ - తెలంగాణ



# ఎన్నికల ప్రణాళిక

## 2018

# మార్పు కోసం బిజెపి



# భారతీయ జనతా పార్టీ
# తెలంగాణ

## ఎన్నికల ప్రణాళిక
## 2018

నమస్కారములు,

మానిఫెస్టో సమర్పించడమంటే తమ వాగ్దానాలను నిబద్ధతతో నెరవేరుస్తామని ప్రజలకు తిరుగులేని హామీ ఇవ్వడం. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రకటించే ఎన్నికల మేనిఫెస్టోలకు ఎంతో విలువ ఇస్తారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను,చేసిన వాగ్దానాలను రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో నెరవేర్చాలని ప్రజలు ఆకాంక్షిస్తారు. కానీ దురదృష్టవశాత్తు తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన తొలి ప్రభుత్వం తన మేనిఫెస్టోను తానే అమలు చేయడంలో ఘోరంగా విఫలమైంది. ఆ రకంగా ప్రజలను దారుణంగా వంచించింది భారతీయ జనతాపార్టీ ఒక జాతీయ పార్టీ. ఈ దేశ సమున్నత విలువలు, మహత్తర సిద్ధాంతాల పునాదిపై ఏర్పడిన పార్టీ.

అందువల్ల ఎన్నికల మేనిఫెస్టో అంటే బి.జె.పి దృష్టిలో అదొక పవిత్ర ప్రమాణపత్రం. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం 2014 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెరవేర్చని అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, బిజెపి రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన హామీ ఇస్తున్నది.

తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కోసం అందరికంటే ముందు డిమాండ్ చేసిన పార్టీగా, భారతీయ జనతా పార్టీకి రాష్ట్రం గురించి, రాష్ట్ర ప్రజల అవసరాల గురించి స్పష్టమైన, సమగ్రమైన అవగాహన ఉంది. గోదావరి జలాలను సమర్ధంగా, సంపూర్ణంగా వినియోగించుకోవడం కోసం పాదయాత్ర జరిపిన తొలి పార్టీ బి.జె.పి. తెలంగాణా ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేయడంలో బి.జె.పి అత్యంత కీలక పాత్ర పోషించింది. అందువల్ల తెలంగాణాను ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో బిజెపికి స్పష్టమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయి.

2004-14 మధ్య మన పాలకులు దేశాన్ని కుంబకోణాల మయం చేసి సగటు భారతీయుడు సిగ్గుతో తలదించుకునే పరిస్థితిని తెచ్చిపెట్టారు. కానీ గత నాలుగున్నర సంవత్సరాలలో శ్రీనరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం దేశాన్ని అవినీతి, కుంభకోణాల రహిత భారతదేశంగా తీర్చిదిద్దుతూ వస్తున్నది. అదే సమయంలో దేశం అన్ని రంగాలలో అద్భుత ప్రగతి సాధిస్తోంది. అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందుతున్నది.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలలో తెలంగాణా అభివృద్ధికి ఎంతో చేయూత నిచ్చింది. 3 వేల కిలోమీటర్లను జాతీయ రహదారులుగా మార్చి రూ 60వేల కోట్లతో రోడ్ల నిర్మాణం, ఉత్తర- దక్షిణ

పవర్ గ్రిడ్‌ల అనుసంధానం, ఎన్.టి.పి.సి ద్వారా 4 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణం, తదితర కార్యక్రమాల ద్వారా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, రూ 5వేల కోట్ల తో రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ద్వారా తెలంగాణాలోని 11 నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.10 లక్షల ఇండ్ల మంజూరు. స్మార్ట్ సిటీ, అమృత్ ద్వారా పలు పట్టణాలలో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామీణాభివృద్ధికోసం పంచాయితీలకు నేరుగా నిధులు, ఎయిమ్స్, నైఫర్, జాతీయ వ్యాధి నివారణ కేంద్రం, ఉద్యానవన విశ్వవిద్యాలయం తదితర జాతీయ సంస్థల మంజూరు,ఫుడ్ పార్కులు,చేనేత క్లస్టర్ల ఏర్పాటు ద్వారా తెలంగాణా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతర కృషి చేస్తున్నది.

తెలంగాణా రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారాలపై బిజెపికి స్పష్టమైన అవగాహన, దూరదృష్టి ఉన్నది. సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారాల గురించి నిబద్ధతతో ఆలోచించినప్పుడే అభివృద్ధి సాధ్యమౌతుంది. గడచిన నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్ర ప్రజలు తీవ్ర నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురయ్యారు. సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే కనీసం ప్రజాప్రతినిధులకు కూడా అందుబాటులో లేకుండా పోయారు. దీనితో ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. తెలంగాణా పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ఉద్యోగులు, విద్యార్థులు,యువకులు మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యమ కారులు వివిధ సామాజిక వర్గాలు గత నాలుగున్నర సంవత్సరాలలో ఈ రాష్ట్ర పాలకుల అనుచిత విధానాల వల్ల బాధితులుగా మిగిలారు.

గొప్ప సంస్కృతి సంప్రదాయాల ఘన వారసత్వం తెలంగాణ సొంతం. నిజాం నిరంకుశత్వ పాలన మెడలు వంచి తెలంగాణ ఆత్మగౌరవ పతాకను ఎగురవేసిన, తిరుగులేని త్యాగాలతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్న ఘన చరిత్ర కలిగిన తెలంగాణా రాష్ట్రప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమగ్ర అభివృద్ధికి, సత్వర సర్వతోముఖ వికాసానికి స్పష్టమైన ప్రణాళికతో తెలంగాణా బిజెపి మీముందుకు వస్తున్నది.

నిండు మనసుతో ఆశీర్వదించి ఆదరిస్తారని ఆశిస్తూ

**భారతీయ జనతా పార్టీ**
తెలంగాణ రాష్ట్రం

# ముఖ్యాంశాలు

## వ్యవసాయం

1

- రైతులకు రూ 2లక్షల వరకు రుణమాఫీ.
- ప్రతి రైతుకు ఉచిత బోరు లేదా బావి మరియు ఉచిత పంపుసెట్టు.
- రైతులకు ఉచితంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ.
- కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రైతులు చెల్లించాల్సి న ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వం తరఫున చెల్లింపు.
- రైతులకు, రైతుకూలీలకు 5 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య, జీవిత బీమా.
- మద్దతు ధరకు అదనంగా బోనస్‌ను పంట కాలానికి ముందే ప్రకటించి, ప్రభుత్వం పంట సేకరణ సమయంలో రైతుల ఖాతాలో నేరుగా జమ. ఇందుకు 10 వేల కోట్ల రూపాయలతో రైతుసంక్షేమ నిధి ఏర్పాటు.

## నీటిపారుదల

2

- కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడం.
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కావలసిన వనరులను కేటాయించి గడువు లోపల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి.
- గోదావరి జలాల ట్రిబ్యూనల్ తెలంగాణాకు కేటాయించిన నీటిని సద్వినియోగం చేసుకునేందుకు 13 చోట్ల తక్కువ ముంపుతో రిజర్వాయర్లు, బ్యారేజ్‌ల నిర్మాణం.
- కృష్ణా గోదావరి నదుల అనుసంధానం ద్వారా 100 టి.ఎం.సి గోదావరి జలాలలను తెలంగాణలోని కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉపయోగించడం. గోదావరి నది, ఉపనదులలో జలరవాణా సౌకర్యం కల్పించడం.

## విద్య

3

- డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా లాప్‌టాప్‌లు
- టాలెంట్ పరీక్ష నిర్వహించి, దానిలో ప్రతిభ కనబరచిన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 25 వేల మంది విద్యార్థులకు ఉచితంగా ఐఐటి,జెఇఇ, బిట్సాట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ.
- 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ. డిగ్రీ, ఆ పై స్థాయి విద్యార్థినులకు యాభై శాతం సబ్సిడీతో స్కూటీలు.
- కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణకు ఫీజు రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు.
- జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల్లో, యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు.
- ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి, ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజి.

## వైద్యం

4

- రాష్ట్రంలోని 3.5 కోట్ల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకమైన ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా రూ.5 లక్షల ఆరోగ్య బీమా వర్తింపు. పేదలకు ఉచితంగా, బి.పిఎల్ కిందికి రాని వర్గాలకు రూ1000 ప్రీమియంతో ఈ పథకం పథకం అమలు. తద్వారా దేశంలోని ఏ వైద్యశాలలో అయినా చికిత్సపొందే సదుపాయం.
- గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇంటివద్దకే వైద్య సేవలు.
- ప్రతి మండలంలో జెనిరిక్ మెడిసిన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు.
- ప్రతి మండల కేంద్రంలో అత్యవసర స్పందన,చికిత్స సౌకర్యంతో అందుబాటులో అంబులెన్సుల ఏర్పాటు.
- AYUSH వైద్య విధాన ప్రోత్సాహానికి చర్యలు.
- ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందే వారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయల బీమా పరిహారం చెల్లించే ప్రధానమంత్రి సురక్షా బీమా పథకం కింద చెల్లించాల్సిన ప్రీమియను అందరికీ రాష్ట్రప్రభుత్వమే చెల్లింపు.

## ఉద్యోగులు

5

- సి.పి.ఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగింపు.
- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంపు.
- కాంట్రాక్ట్, పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక, తదితర ఉద్యోగుల సర్వీస్‌ను బట్టి క్రమబద్ధీకరణ, వేతనాల పెంపు.

## యువత, ఉపాధి

6

- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి 3 నెలల్లో నోటిఫికేషన్ల జారీ.
- అధికారంలోకి వచ్చిన వందరోజులలో మెగా డి.ఎస్.సి ప్రకటన.
- నిరుద్యోగులకు నెలకు రూ 3,116ల నిరుద్యోగ భృతి.
- అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఇంటర్వ్యూ విధానం ఎత్తివేత.
- రాష్ట్రప్రభుత్వం నిర్వహించే ఉద్యోగ నియామక పరీక్షలకు ఫీజు రద్దు.
- సుమారు 5 లక్షలమంది నిరుద్యోగ యువతకు సెక్యూరిటీ లేని రుణాలు.

## సాంఘిక సంక్షేమం

7

- 2022 నాటికి అర్హులైన పేదలందరికీ ఉచితంగా ఇళ్లనిర్మాణం. ఇళ్లునిర్మించి ఇచ్చేవరకు నెలకు రూ 5వేలు అద్దె చెల్లింపు.
- రాష్ట్రంలోని అన్ని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, పబ్లిక్ ప్లేస్‌లలో లీటరు 1 రూపాయకే అటల్ వాటర్ బాటిళ్ల ద్వారా ప్రయాణికులకు సురక్షిత మంచినీరు పంపిణీ.
- బిపిఎల్ కుటుంబాలలోని 55 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు 2,000 రూపాయల పెన్షన్, వితంతువులకు నెలకు 3,000 రూపాయలు పెన్షన్.
- రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ల ఏర్పాటు. వాటికి ప్రతి ఏడాది రూ వెయ్యికోట్లు కేటాయింపు.
- అత్యంత వెనుకబడిన కులాల ఫెడరేషన్ ఏర్పాటు అదే విధంగా కాపు, బలిజ, యాదవ, పద్మశాలి,ముదిరాజ్, మున్నూరుకాపు, గౌడ్‌ల ఫెడరేషన్ ఏర్పాటు.
- దర్జీలు, రజకులు, నాయిబ్రాహ్మణులు, విశ్వకర్మలు, విశ్వబ్రాహ్మణులు తదితర కులాలవారు నిర్వహించే చేతివృత్తులకు కావలసిన విద్యుత్ ఉచితంగా సరఫరా.
- ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇతర పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించడం.

## అమరుల కుటుంబాల సంక్షేమం

8

- అమరుల కుటుంబాలకు రూ 10 లక్షల సహాయం.
- జైలుకు వెళ్లిన తెలంగాణా ఉద్యమ కారులకు నెలకు రూ. 5వేలు పెన్షన్.

## వెనుకబడిన కులాల సంక్షేమం

9

- వెనుకబడిన కులాల కార్పొరేషన్‌కు ప్రతిసంవత్సరం 5000 కోట్ల రూపాయలు కేటాయింపు.
- రజకులను ఎస్సీ కేటగిరీలో, వాల్మీక, బోయ వడ్డెర కులస్తులను ఎస్.టి.జాబితాలో చేర్చేందుకు చర్యలు.
- నేత, గీత, రజక, క్షౌర, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారులు తదితర కులవృత్తులలోని 55 సంవత్సరాలు దాటిన వారికి నెలకు 3000 రూపాయలు పెన్షన్.

## గీతకార్మికుల సంక్షేమం

10

- తాటి చెట్టు ఎక్కే ప్రతి గీత కార్మికునికి 50 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు 3000 రూపాయల పెన్షన్

## ఎస్.సి, ఎస్.టి సంక్షేమం

11

- ఎస్సీల ఎ,బి,సి,డి వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంది. వర్గీకరణ అధికారాలను రాష్ట్రాలకే అప్పగించేలా కేంద్రాన్ని ఒప్పించేందుకు చర్యలు.
- డప్పుకళాకారులు, చెప్పులుకుట్టేవారికి ప్రతి నెలా రూ.3 వేల పెన్షన్.
- పేద గిరిజన కుటుంబాలకు వంద యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సదుపాయం.
- జనాభా దామాషా ప్రకారం గిరిజనుల రిజర్వేషన్ల పెంపు.

## మైనారిటీల సంక్షేమం

12

- కేంద్రప్రభుత్వ పథకాలైన సీకో ఔర్ కమావో,నయా మంజిల్, పడో పరదేశ్, నయా రోష్ని తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తాం.
- వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ.
- మదరసాలలో కంప్యూటర్ శిక్షణ, నైపుణ్య శిక్షణ సౌకర్యం.

## మహిళా సంక్షేమం

13

- సౌభాగ్యలక్ష్మి పథకం పేరుతో వివాహ సమయంలో పేద మహిళలకు లక్ష రూపాయల నగదుతో పాటు ఒక తులం బంగారం.
- బాల్య వివాహాలు, డ్రాపవుట్లను నిరోధించేందుకు గ్రామీణ పేద బాలికలకు 7 వతరగతి నుంచి ఇంటర్ వరకు నెలకు వెయ్యిరూపాయలు స్కాలర్‌షిప్ మంజూరు.
- డ్వాక్రా గ్రూపులకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణం. రూ. లక్ష గ్రాంటు, స్మార్ట్ ఫోన్‌లు.

## సింగరేణి కార్మికుల సంక్షేమం

14

- సింగరేణిలో 20 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు.
- సింగరేణిలో నూరుశాతం కారుణ్య నియామకాల అమలు.
- సింగరేణి సిబ్బందికి రూ 15 లక్షల గృహనిర్మాణ అడ్వాన్సు, నేరుగా సింగరేణి నుంచే చెల్లించే ఏర్పాటు. అతి తక్కువ వడ్డీతో నెలవారీ వాయిదాల రికవరీ.

## పారిశ్రామిక రంగం, ఎం.ఎస్.ఎం.ఇ

15

- వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు కేటాయింపులు రూ2,000 కోట్లకు పెంపు.
- ఎం.ఎస్.ఎం.ఇ కి ఇచ్చే రుణాలకు 4 శాతం వరకు వడ్డీ సబ్సిడీ.
- ఖాయిలాపడిన సంస్థల పునరుద్ధరణకు 2,000 కోట్ల రూపాయలతో నిధి, ప్రభుత్వం పునరుద్ధరించే సంస్థలలో కార్మికులకు భాగస్వామ్యం.
- సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు ఉచిత విద్యుత్ సదుపాయం.

## గ్రామీణాభివృద్ధి

16

- రాష్ట్ర ప్రభుత్వం ద్వారా స్థానికసంస్థలకు కేటాయించే బడ్జెట్‌ను రెట్టింపు చేసేందుకు చర్యలు.
- గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పటిష్ఠ చర్యలు.

## జర్నలిస్టులు

17

- జర్నలిస్టుల సంక్షేమ నిధికి ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల బడ్జెట్.
- జర్నలిస్టులకు జిల్లా, మండల కేంద్రాలలో ఇంటి స్థలాల కేటాయింపు, అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు.

## ఐటి రంగం

18

- 5 వేల కోట్ల రూపాయలతో వెంచర్‌కాపిటల్ ఫండ్ ఏర్పాటు చేసి స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం.
- ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్,, నిజామాబాద్,నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఖమ్మంలలో ఐటి ఇంక్యుబేటర్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ఐటి విస్తరణకు కృషి.
- రాష్ట్రంలోని జనగామ, భువనగిరి, సూర్యాపేట, సిద్దిపేట, మంచిర్యాల, సంగారెడ్డి, కామారెడ్డి, వనపర్తి, నిర్మల్, జగిత్యాల తదితర తృతీయశ్రేణి పట్టణాలలో బి.పి.ఒలను ప్రోత్సహించడం ద్వారా సాధారణ డిగ్రీ విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పన.
- ఐటి సిబ్బంది జీతభత్యాలు, పని ప్రదేశంలో వేధింపులు, ఇతర ఉద్యోగి సంబంధ సమ స్యల పరిశీలనకు ఐటి  ఉద్యోగస్థుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఉద్యోగభద్రత కల్పన.

## కళలు, సంస్కృతి

19

- సెప్టెంబర్ 17 తెలంగాణా విమోచన దినాన్ని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహణ.
- వృద్ధ కళాకారులకు నెలకు రూ3000 పెన్షన్.
- రాష్ట్రంలో నివసిస్తున్న మళయాళీ,తమిళ, కన్నడ, మరాఠీ, గుజరాతీ, పంజాబీ, బెంగాలి, ఒరియా, హిందీ, తదితర భాషలు మాట్లాడే వారి సంక్షేమం కోసం లింగ్విస్టిక్ బోర్డు ఏర్పాటు. రూ100 కోట్ల కేటాయింపు.
- కైలాస్ మానస సరోవర్‌యాత్ర, కాశీ, పూరీ, చార్‌ధామ్ క్షేత్రాల సందర్శనకు సీనియర్ సిటిజన్లకు సబ్సిడీ.
- ఉత్సవాలు, పండుగల సమయంలో ప్రతి ఏటా లక్ష గోవుల వితరణ.

## పట్టణాభివృద్ధి

20

- హెచ్.ఎం.డి.ఎ పరిధితో సహా అన్ని నగరాలు, పట్టణాలలో నిర్మాణ అనుమతులకు సింగిల్ విండో వ్యవస్థ.
- "పాత ఆటో ఇవ్వండి, కొత్త ఆటో పొందండి" అనే నినాదంతో పర్యావరణ హిత స్వచ్ఛ వాహనాలకు ప్రోత్సాహం.

## మౌలిక సదుపాయాలు

21

- రాష్ట్ర వ్యాప్తంగా నగరాలలో, పట్టణాలలో నెలకు 1రూపాయకే పుష్కలంగా నల్లాల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా
- ఎగుమతులను ప్రోత్సహించేందుకు డ్రై పోర్టుల ఏర్పాటు.
- పెట్రోలు, డీజిల్ మీద వ్యాట్‌ను కుదించి పెట్రోలు డీజిల్‌పై కనీసం 10 రూపాయలు తగ్గింపు.

## గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి

22

- హైదరాబాద్ నుంచి తాండూరు, కామారెడ్డి, జనగామ, నల్లగొండ, జడ్చర్ల వరకు ఎం.ఎం.టి.ఎస్ సదుపాయం పొడిగింపు.
- అన్ని బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ఇంటింటికి ప్రతి రోజూ మంచినీరు.
- మెట్రోరైలు సదుపాయాన్ని పటాన్‌చెరు,సూరారం, కొంపల్లి, అల్వాల్, ఇసిఐఎల్, బిఎన్‌రెడ్డి నగర్, తుక్కుగూడ, రాజేంద్రనగర్ ప్రాంతాలకు విస్తరణ.
- వంద రోడ్ కూడళ్ల వద్ద ఫ్లైఓవర్లు నిర్మాణం.

## సుపరిపాలన

23

- ప్రతిభ కనబరచిన కానిస్టేబుళ్లకు ఎస్.ఐ స్థాయికి పదోన్నతికి అవకాశం.
- టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ సేవలకు సంబంధించి అన్ని ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి చర్యలు.
- సిటిజన్ యాప్‌ను రూపొందించి పౌరుల డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్, ఓటర్ ఐడి, పుట్టిన తేదీ సర్టిఫికెట్లువంటి వాటిని ఎలక్ట్రానిక్ సర్టిఫికేట్ రూపంలో వినియోగానికి అవకాశం.

## విద్యుత్ రంగం

24

- 10వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తికి చర్యలు.
- ఉత్తర–దక్షిణ పవర్ గ్రిడ్‌ల అనుసంధానం ద్వారా నిరంతర విద్యుత్

## క్రీడా రంగం

25

- వెయ్యి కోట్ల రూపాయలతో తెలంగాణా క్రీడా నిధిని ఏర్పాటు చేసి క్రీడా రంగ అభివృద్ధితోపాటు వెయ్యి మంది క్రీడాకారులకు సంవత్సరానికి మూడు లక్షల రూపాయలనుంచి ఐదు లక్షల రూపాయల వరకు స్కాలర్‌షిప్ మంజూరు.
- జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు భృతి.
- కోచ్‌లకు పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తింపు, వేతనాల పెంపు.

## హోంగార్డుల సంక్షేమం

26

- హోంగార్డుల సర్వీస్‌ను క్రమబద్ధీకరణ, కానిస్టేబుళ్లతో సమానంగా ప్రభుత్వ సౌకర్యాలు.
- హోంగార్డులందరికీ ఇళ్ళ మంజూరు.

# బిజెపి ఎన్నికల ప్రణాళిక (ఎలెక్షన్ మ్యానిఫెస్టో)

## ◆ వ్యవసాయరంగం

కేంద్రంలో శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం, గత నాలుగున్నర సంవత్సరాలుగా రైతును రాజును చేసే విధంగా ప్రణాళికలు రచించి అమలుచేస్తున్నది. దేశ చరిత్రలో మొదటిసారిగా కనీస మద్దతు ధరను భారీగా పెంచి ఫసల్ భీమా యోజన లాంటి పథకాన్ని ప్రకటిస్తే, తెలంగాణా ప్రభుత్వం అహంకారపూరిత, సహాయ నిరాకరణ ధోరణి మూలంగా రాష్ట్ర రైతులు ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. రాష్ట్ర రైతుల అవసరాలను, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వ సమన్వయంతో రైతులకు మేలు చేసే విధంగా భారతీయ జనతా పార్టీ ఈ కింది హామీలను ఇస్తోంది.

- రైతులకు రూ 2లక్షల వరకు రుణమాఫీ.
- ప్రతి రైతుకు ఉచిత బోరు లేదా బావి లేదా ఉచిత పంపుసెట్టు.
- రైతులకు ఉచితంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ.
- కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రైతులు చెల్లించాల్సిన ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లింపు.
- రైతులకు, రైతుకూలీలకు 5 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య, జీవిత బీమా.
- మద్దతు ధరకు అదనంగా బోనస్‌ను పంట కాలానికి ముందే ప్రకటించి, ప్రభుత్వం పంట సేకరణ సమయంలో రైతుల ఖాతాలో నేరుగా జమ. ఇందుకు 10 వేల కోట్ల రూపాయలతో రైతుసంక్షేమ నిధి ఏర్పాటు.
- ప్రత్యేక వ్యవసాయ వార్షిక బడ్జెట్ సమర్పణ.
- నకిలీవిత్తనాలను అరికట్టేందుకు ప్రతిజిల్లాలో ఐపిఎస్ అధికారితో విజిలెన్స్, మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు.
- ఉల్లి, టమాటా తదితర కూరగాయల ధరల స్థిరీకరణ నిధి.
- ప్రతిమండలంలో డ్రై, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు.
- వ్యవసాయ పరికరాల కొనుగోలుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పి.ఒ)కు రూ10లక్షల సబ్సిడీ, రూ. 25 లక్షలు పెట్టుబడి రుణం.
- ఉద్యాన పంటలను ప్రోత్సహించడానికి వెయ్యికోట్ల రూపాయల నిధితో సెగ్రిగేషన్, స్టోరేజ్, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఎగుమతుల సదుపాయం.

- అన్ని ప్రభుత్వ పథకాలలో మహిళా రైతులకు ప్రాధాన్యత.
- రైతు సహకార సంస్థల పటిష్టం.
- సేంద్రియ వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం. సేంద్రీయ ఉత్పత్తులకు ప్రత్యేక ధర, మార్కెటింగ్ సదుపాయం, సర్టిఫికేట్ ఇచ్చే ఏర్పాటు.
- తక్కువ నీటిని వినియోగించే పంటలకు ప్రోత్సాహం, ఆధునికసాగు పద్ధతుల వినియోగం.
- వరంగల్ చపాటా మిర్చి, తెలంగాణ మామిడి హిమయత్ పసంద్ అభివృద్ధి, ఎగుమతికి ప్రోత్సాహం.
- పసుపు, మిర్చిలను మద్దతు ధరల జాబితాలో చేర్చే ఏర్పాటు.
- మేలు జాతి పశు సంపద అభివృద్ధికి చర్యలు,నాణ్యమైన పశుదాణా ఉత్పత్తి.
- డైరీ ఉత్పత్తులు, డైరీ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధిని ఏర్పాటు చేసి ఉపాధి కల్పనకుతోడ్పాటు.
- సర్దార్ వల్లభాయ్ పటేల్ రైతుబంధు శాఖలను జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఏర్పాటుచేసి వ్యవసాయ పథకాల పర్యవేక్షణ.
- భీమా కంపెనీలను జవాబుదారి చేసే విధంగా ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ఏర్పాటు.
- రైతులకు సాగు అవసరాలకు డీజిల్‌పై 50 శాతం సబ్సిడీ.
- సన్న,చిన్న రైతులకు వ్యవసాయ పనిముట్లు ఉచితంగా సరఫరా.
- ట్రాక్టర్లు, పంటకోత మిషన్, నాట్లువేసే యంత్రాల కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ.
- ప్రత్యేకంగా విత్తన ఎగుమతి ప్రోత్సాహక బోర్డు ఏర్పాటు.
- రైతు కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సదుపాయం.
- రైతుల నుంచి కనీసం 20 శాతం వ్యవసాయ ఉత్పత్తులను ఎఫ్.పి.ఒ ల ద్వారా సేకరణ.
- కౌలు రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వ ప్రయోజనాలు పొందేవిధంగా చట్టాలలో తగిన మార్పులు.
- పంటకోత తర్వాత వచ్చే ఎండుగడ్డిని, పంట వ్యర్థాలను రైతుల నుంచి కొనుగోలుచేసి జీవఇంధనంగా మార్చే ఏర్పాటు
- భూమిలేని రైతు కూలీల సమగ్ర వివరాలతో డాటాబ్యాంక్ రూపొందించి, వారి సంక్షేమానికి చర్యలు. వారికి ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా ప్రయోజనాలు.
- భూ నిర్వాసితులకు న్యాయం, తగిన పరిహారం
- భూమిలేని రైతు కూలీలకు పశువుల కొనుగోలుకు సబ్సిడీ.
- బయోగ్యాస్, ఎరువులకోసం ఆవుపేడ వినియోగంతో రైతుకు రాబడి వచ్చేవిధంగా ఒక పథకం అమలు.
- రైతులందరికీ సబ్సిడీ పై బిందు, స్ప్రింక్లర్ సేద్యానికి ప్రోత్సాహం.
- వినూత్న వ్యవసాయ యంత్రపరికరాల రూపకల్పనకు కృషి చేసే సంస్థలు, వాటిని రైతులకు నేరుగా అమ్మే పరిశ్రమలకు నూరుశాతం పన్ను సబ్సిడీ మంజూరు.
- 2014 నుంచి ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబ స్థితిగతులపై సమగ్ర సర్వే నిర్వహించి ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు.

## ◆ నీటిపారుదల రంగం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంకల్పించిన నదుల అనుసంధాన కార్యక్రమంలో భాగంగా కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం ద్వారా 100 టి.ఎం.సిల తరలింపుతో నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలలో సాగునీటి సౌకర్యం. కృష్ణా, గోదావరిలపై నిర్మించే సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు. ప్రతి గ్రామంలోని అన్ని చెరువులు కుంటల అభివృద్ధి, కట్టలు, తూములు, అలుగులు మత్తడులను పటిష్టం చేయడం ద్వారా భూగర్భజలాల పెంపు.

## ◆ కృష్ణా నదీ జలాల వినియోగం

- కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు,కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి పాలమూరు జిల్లాను సస్య శ్యామలం చేయడం.
- పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు కావలసిన వనరులను కేటాయించి గడువులోపల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి.
- కృష్ణానదీ జలాలలోని 811 టి,ఎం,సిలలో తెలంగాణా వాటాకు కేటాయించిన 299 టి.ఎం.సిల నీటిని మరింత పెంచడానికి న్యాయపోరాటం.బ్రజేష్ కుమార్ ట్రిబ్యూనల్ కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య కేటాయింపులే కాకుండా, కర్ణాటక మహారాష్ట్ర కేటాయింపులను కూడా పునస్సమీక్షించేలా న్యాయపోరాటం చేయడం.
- మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణ్‌పేట్, కొడంగల్ ప్రాంతాలను సస్యశ్యామలం చేయడం.

## ◆ గోదావరి జలాలు

- గోదావరి జలాల ట్రిబ్యునల్ తెలంగాణాకు కేటాయించిన 954 టి.ఎం.సిల నీటిలో ప్రస్తుతం 433 టి.ఎం.సిల నీటిని వివిధ ప్రాజెక్టుల ద్వారా వినియోగించడం జరుగుతోంది. మిగతా 521 టి.ఎం.సిల నీటి వినియోగానికి బిజెపి ప్రాధాన్యత నిస్తుంది.
- కాళేశ్వరం వద్ద 115 మీటర్ల ఎత్తుతో 88 టిఎంసిల నీటి సామర్థ్యంతో, ముంపు ప్రాంతం కనిష్టంగా ఉండే విధంగా రిజర్వాయర్ నిర్మాణం.
- శ్రీరాంసాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టుల మధ్య గండ్లపేట, తాడ్‌పాకల్, ఎద్దండి, వేములకుర్తి, మేడంపల్లి, జగన్నాథపూర్, రంగసాగర్, కొమురపల్లి, తిమ్మాపూర్‌ల వద్ద ఎలాంటి ముంపు లేకుండా 37 టి.ఎం.సిల సామర్థ్యంతో నీటిపారుదల, విద్యుత్ ఉత్పత్తి, చేపల పెంపకం, పారిశ్రామిక అవసరాలతోపాటు పర్యాటక అభివృద్ధికి 9 బ్యారేజ్‌ల నిర్మాణం.
- మంథని వద్ద 132 మీటర్ల ఎత్తువద్ద 6.9 టి.ఎం.సిల సామర్థ్యంతో, ఇచ్చంపల్లి వద్ద 100 మీటర్ల ఎత్తువద్ద 21 టి.ఎం.సిల సామర్థ్యంతో, కాంతాలపల్లి వద్ద 85 మీటర్ల ఎత్తుతో 25 టి.ఎం.సి.ల సామర్థ్యంతో బ్యారేజ్ నిర్మాణం. ఈ ప్రాజెక్టుల నిర్మాణంవల్ల గోదావరి నదిలో జలరవాణా సౌకర్యం కలగడమే కాకుండా కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చడం.
- ప్రస్తుత ప్రాజెక్టులైన మిడ్‌మానేరు, లోయర్ మానేరు, తోటపల్లి, సాలివాగు, రామప్ప పాకాల లక్నవరం, గణపూర్ చెరువుల మాదిరిగా ఉపనదులు, వాగులపై మరిన్ని ప్రాజెక్టుల నిర్మాణం.
- తుమ్మడిహట్టి వద్ద ప్రాణహితపై బ్యారేజి నిర్మాణం.అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా గోదావరి నదిపై నిర్మంచిన మంథని రిజర్వాయర్‌లోకి తరలింపు.

## ◆ విద్యుత్‌రంగం

- పదివేల మెగావాట్ల అదనపు విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు.
- సంవత్సరానికి అదనంగా వెయ్యిమెగావాట్ల సౌర, పవన విద్యుత్తు ఉత్పత్తికి ప్రోత్సాహం.
- రాష్ట్రంలో మెగా సోలార్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు.
- రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిసామర్ధ్యం రెట్టింపు, విద్యుత్ ఒప్పందాల పరిశీలన, సరైన ధరకు విద్యుత్ కొనుగోలు.
- ప్రతిగ్రామంలో వంద మంది రైతులకు సౌరవిద్యుత్ పంపులు సబ్సిడీ ధరకు సరఫరా.
- ఎన్.టి.పి.సి ద్వారా రామగుండంలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సత్వర చర్యలు.
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు విద్యుత్‌లైన్లు పటిష్టం చేయడం ద్వారా విద్యుత్‌సరఫరా నష్టాల తగ్గింపు,లో ఓల్టేజి సమస్యకు పరిష్కారం.
- వరోరా–వరంగల్ మధ్య నిర్మాణమౌతున్న విద్యుత్‌లైను యుద్ధప్రాతిపదికపై పూర్తి. ఉత్తర దక్షిణ పవర్ గ్రిడ్‌ల అనుసంధానం.

## ◆ విద్యారంగం

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి విద్యార్థులను, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రక్రియ కొనసాగిస్తున్నది.విద్యారంగాన్ని ఈ కష్టాలనుంచి బయటపడేసి విద్యార్థులలో, అధ్యాపకులలో ఈ ప్రభుత్వం వల్ల ఏర్పడిన ఆత్మన్యూనతా భావాన్ని తొలగించి విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసి విశ్వవిద్యాలయాలతోపాటు కళాశాలలు, పాఠశాలలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిచ్చి విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడం ద్వారా విశ్వవిద్యాలయాలను నాలెడ్జ్ హబ్‌లుగా, భారతదేశాన్ని విజ్ఞానఖనిగా మార్చేదిశగా భారతీయ జనతాపార్టీ ఈ కింది కార్యక్రమాలు అమలు చేస్తుంది.

- డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా లాప్‌టాప్‌లు.
- టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరచిన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 25 వేల మంది విద్యార్థులకు ఉ చితంగా ఐఐటి,జెఇఇ, బిట్సాట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ.
- 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ. డిగ్రీ, ఆ పై స్థాయి విద్యార్థినులకు యాభై శాతం సబ్సిడీతో స్కూటీలు.
- కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణకు ఫీజు రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు.
- జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు.
- ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి, ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజి.
- ప్రభుత్వ కళాశాలల్లో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ.
- విద్యాలయాలు, పరిశ్రమల మధ్య అనుసంధానం. వెయ్యి కోట్ల రూపాయలతో పరిశోధన నిధి ఏర్పాటు.
- విద్యాసంస్థలలో డొనేషన్ల రద్దుకు చర్యలు.
- డిగ్రీలో వచ్చిన మార్కుల శాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు రాసేందుకు అనుమతి.

- మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- విద్యాహక్కు చట్టం గురించి ప్రజలలో అవగాహన పెంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు లభించేలా చర్యలు. రిజర్వుడు సీట్ల విద్యార్థుల ఫీజును ప్రత్యక్షనగదు బదిలీ పథకం కింద విద్యార్థుల ఖాతాలలో నేరుగా జమ.
- ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి, డిప్యూటి యం.ఇ.ఓ పోస్టుల భర్తీ.
- పాఠశాలలు, కళాశాలలలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్సిబ్బంది పోస్టుల క్రమబద్ధీకరణ.
- ఇంజనీరింగ్ విద్యను సంస్కరించి క్రెడిట్ ఆధారిత గ్రేడింగ్, ఓపెన్ బుక్ పద్ధతి అమలు.
- ఇంగ్లీషు భాషపై విద్యార్థులు పట్టు పెంచుకునేందుకు ఇంగ్లీషు భాషా నైపుణ్యాల అభివృద్ధి.
- కేంద్రీయ విద్యా సంస్థలతో సమానంగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం.
- ప్రాథమిక విద్యనుంచి హైస్కూలు విద్య వరకు విద్యార్థులకు మూడు జతల దుస్తుల పంపిణీ.
- వృత్తివిద్యను 9 వతరగతి నుంచి ప్రారంభించి బలోపేతం.
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను హైస్కూలు స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఏర్పాటు.
- ఫీజు రీఇంబర్స్మెంట్ పథకాన్ని సమర్థవంతంగా అమలు, సకాలంలో ఫీజుల చెల్లింపు.
- అన్ని మాధ్యమిక పాఠశాలల్లో డిజిటల్ బోధనకువీలుగా ప్రొజెక్టర్లు, స్మార్ట్ క్లాసుల ఏర్పాటు.
- ప్రతి జిల్లాకు ప్రభుత్వ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఉండేలా చర్యలు
- అటల్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు ద్వారా విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి కృషి.
- మారుమూల గ్రామాలలోని విద్యార్థులు, సమీప హైస్కూలుకు వెళ్లడానికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం.
- ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులకు కనీసపే స్కేలు నిర్ధారించి వారి జీవన పరిస్థితులు మెరుగుకు చర్యలు, వారికోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు శిక్షణ.
- పాఠశాలలను దత్తత తీసుకునేవిధంగా కార్పొరేట్ సామాజిక బాధ్యతకు ప్రోత్సాహం.
- ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ.
- ప్రతి నియోజకవర్గంలో వ్యవసాయ, పాలిటెక్నిక్ కాలేజీ.
- ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు.
- ఖమ్మం జిల్లాలో మరో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి.
- యూనివర్సిటీలలో పదవీకాలం ముగిసిన వెంటనే ఉపకులపతులు, పాలకమండళ్ల నియామకం.
- యూనివర్సిటీ విద్యార్థుల పూర్తి మెస్ బిల్లును ప్రభుత్వమే భరించేలా చర్యలు.
- సాంకేతిక విద్యా ప్రమాణాలను కాపాడేందుకు రాష్ట్రస్థాయిలో ఒక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు.
- విద్యాపరమైన ఒత్తిడి ఎదుర్కొంటున్న విద్యార్థులకు అండగా ఉండేందుకు అన్ని విద్యా సంస్థలూ సైకాలజిస్టులను నియమించేలా చర్యలు.
- ప్రైవేట్ విద్యా సంస్థల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి.

- యుజిసి నిబంధనల ప్రకారం యూనివర్సిటీల అటానమీని కాపాడుతాం.
- ఉస్మానియా యూనివర్సిటీతో పాటు ఇతర యూనివర్సిటీల భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు.
- ఎన్.ఎస్.ఎస్ కింద నమోదైన వేలాది మంది విద్యార్థుల సేవలను స్వచ్ఛభారత్ కార్యకలాపాలతో అనుసంధానం, విద్యాలయాలలో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు చర్యలు.
- మదరసాలలో గణితం,సైన్స్ వంటి సబ్జెక్టులను ఎన్.సి.ఇ.ఆర్.టి సిలబస్ ప్రకారం బోధనకు చర్యలు.
- పాఠశాలలకు ఉన్న విద్యుత్ టారిఫ్ తగ్గింపు.
- పాఠశాల విద్య నుంచి పాఠ్యాంశంగా యోగా.

## ◆ వైద్యం, ఆరోగ్యం

నాణ్యమైన వైద్యం, ప్రతి వ్యక్తి ప్రాథమిక హక్కుఅని భారతీయ జనతా పార్టీ భావిస్తుంది. ముఖ్యంగా నిరుపేదలకు వైద్యం అందుబాటులోకి తేవడం అనేది ముఖ్యమైన లక్ష్యం. ప్రతి గ్రామంలో పట్టణంలో నాణ్యమైన వైద్యం అందించే మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది నియామకం యుద్ధప్రాతిపదికన చేపట్టి సంవత్సర కాలంలో ప్రతి పౌరునికి అందే విధంగా కృషి చేస్తుంది. ఈ దిశగా వైద్య ఆరోగ్య రంగాన్ని మెరుగుపరిచేందుకు బి.జె.పి ఈ ప్రతిపాదనలు సమర్పిస్తున్నది.

- రాష్ట్రంలోని 3.5 కోట్ల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకమైన ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా రూ.5 లక్షల ఆరోగ్య బీమా వర్తింపు. పేదలకు ఉచితంగా, బి.పిఎల్ కిందికి రాని వర్గాలకు రూ.1000 ప్రీమియంతో ఈ పథకం పథకం అమలు. తద్వారా దేశంలోని ఏ వైద్యశాలలో అయినా చికిత్సపొందే సదుపాయం.
- గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇంటివద్దకే వైద్య సేవలు.
- ప్రతి మండలంలో జెనిరిక్ మెడిసిన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు.
- ప్రతి మండల కేంద్రంలో అత్యవసర స్పందన,చికిత్స సౌకర్యంతో అందుబాటులో అంబులెన్సుల ఏర్పాటు.
- AYUSH వైద్య విధాన ప్రోత్సాహానికి చర్యలు.
- ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందే వారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయల బీమా పరిహారం చెల్లించే ప్రధానమంత్రి సురక్షా బీమా పథకం కింద చెల్లించాల్సిన ప్రీమియను అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చెల్లింపు.
- వైద్యులు సిఫార్సు చేసే అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించే ప్రభుత్వ డయాగ్నస్టిక్ కేంద్రాలను మండల స్థాయిలో ఏర్పాటు.
- హెల్త్ సబ్ సెంటర్లను హెల్త్ వెల్‌నెస్ సెంటర్లుగా మార్పు.
- పేషెంట్లకు ప్రత్యేక హెల్త్ ఐడిని రూపొందించి వారి చికిత్సకు సంబంధించిన సమాచారం ఆన్‌లైన్‌లో అందుబాటుకు చర్యలు. దీనిద్వారా అనవసర పరీక్షలు, అనవసర చికిత్సలకు అడ్డుకట్ట.
- హెల్త్ టూరిజం అభివృద్ధి.
- అన్ని జిల్లా ఆస్పత్రులను మల్టీస్పెషాలిటీ ఆస్పత్రుల స్థాయికి పెంపు.
- సంప్రదాయ వైద్య విధానాలకు సముచిత ప్రోత్సాహం.

- రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు, చికిత్సకు రోడ్డు ప్రమాద బాధితుల ప్రత్యేక నిధి ఏర్పాటు
- తలసేమియా వంటి అరుదైన జబ్బుల బారినపడే పిల్లలకు, దివ్యాంగులైన పిల్లలకు ఉచిత చికిత్స, మందులు.
- జిల్లా ఆస్పత్రులను ప్రాధాన్యతా ప్రాతిపదికన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్పు.
- పాఠశాల విద్యార్థులలో విటమిన్ లోపాలను తొలగించేందుకు అవసరమైన వారికి మల్టీవిటమిన్ మాత్రల సరఫరా.
- వైద్య పరికరాలు, మందులతో పాటు కార్పొరేట్ ఆస్పత్రులలో బిల్లుల నియంత్రణకు రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు.
- ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం, జర్నలిస్టుల హెల్త్ స్కీం బకాయిలు వెంటనే చెల్లింపు. భవిష్యత్తులో ప్రతినెలా క్రమం తప్పకుండా చెల్లింపు.
- ఆస్పత్రులు, వైద్యపరికరాల తయారీ, అమ్మకపు సంస్థలు, మెడికల్ స్టోర్‌లు వైద్య సేవల రంగానికి సంబంధించిన వ్యక్తులు, సంస్థల సమగ్ర రిజిస్టర్ ఏర్పాటు చేసి, సేవలు, ఫీజులకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం.
- ప్రతి జిల్లాలో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు.
- ప్రతి జిల్లాలో హెల్త్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసి నామ మాత్ర అద్దెకు వైద్యులకు భవనాల కేటాయింపు.తద్వారా తక్కువ ధరకు వైద్యసేవలు ప్రజలకు అందే సదుపాయం.
- వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, యోగా, కౌన్సిలింగ్‌కు ప్రత్యేక కేంద్రాలు.
- నవజాత శిశువుల ఆరోగ్య సమస్యలు, జన్యుపరమైన లోపాలను గుర్తించి తొలిదశలోనే వాటి చికిత్సకు ప్రత్యేక ఏర్పాటు
- ప్రైవేటు ఆస్పత్రులలో అందే వైద్య సేవలకు సంబంధించిన వివరాలు, ఫీజుల సమాచారం ఆన్‌లైన్‌లో, బోర్డుల రూపంలో తెలియజేయడం.
- మదరసాలలోనూ పిల్లలకు పౌష్టికాహారం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షల నిర్వహణ.
- రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులను ఆదుకునే వారికి చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చర్యలు.

## ◆ ఆర్.ఎం.పిలు, పి.ఎం.పిల సంక్షేమం

- అర్.ఎం.పి డాక్టర్లు, పి.ఎం.పి డాక్టర్లకు వృత్తిపరమైన శిక్షణనిచ్చి ప్రభుత్వ గుర్తింపు, శిక్షణ కేంద్రాల ఏర్పాటు.
- ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో ఆర్.ఎం.పి, పి.ఎం.పిల సేవల వినియోగం.

## ◆ ఫార్మసిస్టుల సంక్షేమం

- ఫార్మాడి డాక్టర్ల కోసం క్లినికల్ ఫార్మసిస్ట్ కేడర్ ఏర్పాటు.
- ఆరోగ్యశ్రీ చెయిన్‌లో ఉన్న ఆస్పత్రులలో క్లినికల్ ఫార్మసిస్ట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు.
- ఎన్.యు.హెచ్.ఎం, ఎన్.ఆర్.హెచ్.ఎం, ఎన్.ఎ.సి.ఒ, ఆర్.ఎన్.టిసిపి తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో ఫార్మసిస్ట్‌ల సేవల వినియోగం.
- ముద్ర యోజన కింద స్వయం ఉపాధికి సులభతర రుణాలు.

## ◆ సుపరిపాలన

- టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ అవినీతి రహిత, పారదర్శక పాలనకు పెద్దపీట.
- ప్రభుత్వ సేవలకు సంబంధించి అన్ని ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి చర్యలు. ప్రజలు తాము సమర్పించిన ఫిర్యాదుల పరిష్కార స్టేటస్ తెలుసుకునే ఏర్పాటు.
- సిటిజన్ యాప్‌ను రూపొందించి పౌరుల డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్, ఓటర్ ఐడి, పుట్టిన తేదీ సర్టిఫికెట్లువంటి వాటిని ఎలక్ట్రానిక్ సర్టిఫికేట్ రూపంలో వినియోగానికి అవకాశం.
- ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీలు, క్రమశిక్షణా చర్యలు, సస్పెన్షన్లు వంటి వాటిపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఒక ప్రత్యేక వ్యవస్థకు అప్పగించడం.
- ప్రజల హక్కుల రక్షణ విషయంలో అవగాహన కల్పించేందుకు పత్రికలు, టెలివిజన్, షార్ట్ ఫిల్మ్, చర్చలు, ప్రసంగాలు, ప్రకటనలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం.
- ప్రభుత్వ పథకాలపై సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల స్పందనను తెలుసుకోవడం, పరిస్థితుల మెరుగుకు చర్యలు.
- నారాయణపేట జిల్లా ఏర్పాటుకు చర్యలు.
- రాష్ట్ర ప్రభుత్వ కొనుగోళ్లకు సంబంధించి అమ్మకం దారులు ఒక పోర్టల్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకునే ఏర్పాటు. ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారి నుంచే పారదర్శక పద్ధతిలో ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్.
- రాష్ట్రస్థాయిలో నిరుపయోగమైన చట్టాల రద్దు, కొన్ని చట్టాల సవరణకోసం చట్టాల సంస్కరణల కమిషన్ ఏర్పాటు.
- మెట్రోకార్డును బస్సు టికెట్‌తో అనుసంధానం చేస్తూ ప్రజారవాణాకు ఒక సిటీ, ఒక కార్డు విధానం అమలు.
- ఆన్‌లైన్ వ్యాపార కార్యకలాపాలు, సేవలలో వినియోగదారులు మోసపోకుండా చూసేందుకు వినియోగదారుల ఫిర్యాదుల వ్యవస్థ ఏర్పాటు.
- ప్రభుత్వం జారీచేసే అన్ని సర్టిఫికెట్లలో బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వాడి మోసాలను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు.
- ప్రజలు పోలీస్‌స్టేషన్లో దాఖలు చేసే ఫిర్యాదులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచి, ప్రతి కేసుకు ఒక ఐడి ఇచ్చి దాని స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకునే ఏర్పాటు.
- విజిల్ బ్లోయర్ చట్టం పకడ్బందీగా అమలు.
- ప్రభుత్వ కార్యాలయాలలో సిసిటివి కెమెరాల ఏర్పాటు.
- అన్ని ప్రభుత్వ ప్రాజెక్టుల రూపకల్పనకు సింగిల్ విండో పద్ధతి, ప్లానింగ్ దశలోనే వివిధ విభాగాల మధ్య సమన్వయానికి కృషి.
- నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను సర్టిఫై చేసేందుకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు.
- చిన్న వ్యాపారులకు అకౌంటింగ్, లీగల్ సర్వీసెస్ సేవలు అందించే వారికి యాభై శాతం ఫీజు ప్రభుత్వమే చెల్లింపు.
- ఎస్.సి, ఎస్.టి, ఒబిసి సర్టిఫికేట్లు గ్రామ పంచాయితీల తనిఖీతో రెవిన్యూ సిబ్బంది మంజూరు చేసే విధంగా చర్యలు, దీని ద్వారా నకిలీలకు అడ్డుకట్ట.

## ◆ ఉద్యోగుల సంక్షేమం

ఏ ప్రభుత్వ నిర్వహణలో అయినా ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనది. ప్రజాస్వామ్య లక్ష్యాలు సాకారం కావాలంటే ఉద్యోగులు సమర్థవంతంగా పని చేయగలగాలి. వారు సమర్థవంతంగా పనిచేసే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఉద్యోగుల కృషికి ప్రోత్సాహకరంగా ఉద్యోగుల సంక్షేమం కోసం బిజెపి కింది చర్యలు చేపడుతుంది.

- సి.పి.ఎస్ విధానం రద్దుచేసి పాత విధానం కొనసాగింపు.
- ఉద్యోగస్తులకు హెల్త్‌కార్డుల జారీ.
- తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు నుంచి 2018 జూన్ 2 వరకు వేతన సవరణ కమిషన్.
- కొత్తగా ఇల్లు నిర్మించుకోవడానికి, కుమార్తె వివాహానికి ఉద్యోగులకు వడ్డీ లేని రుణ సదుపాయం.
- రెండు శ్లాబ్‌ల ఇంటి అద్దె అలవెన్సు రద్దు.
- అన్నిరకాల ఉద్యోగులకు ఇళ్లస్థలాల పంపిణీ.
- కేంద్రప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఎల్.టి.సి సౌకర్యం, ఆరోగ్యపథకం. ఎల్.టి.సి సదుపాయాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకూ వర్తింపు.
- రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగాల నియామకం రద్దు.
- టైమ్‌స్కేలు, పార్ట్‌టైమ్, కంటింజెంట్, కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసుల రెగ్యులరైజేషన్‌కు చర్యలు. సర్వీసు రెగ్యులర్ అయ్యే వరకు వేతనాల పెంపు.
- తెలంగాణా ఇంక్రిమెంట్‌ను బేసిక్‌లో కలిపి పెన్షన్ ప్రయోజనాలు వర్తింపు.
- ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న తెలంగాణా ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకువచ్చేందుకు చర్యలు.
- పదవీ విరమణ సమయంలో ఆర్జిత సెలవును నగదుగా మార్చుకునే సదుపాయాన్ని 300 రోజుల నుంచి 360రోజులకు పెంపు.
- భాషా పండితులు, పి.ఇ.టిలకు పదోన్నతులు.
- ఇంటిస్థలం లేని ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం వర్తింపు.
- ప్రైవేటు విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల జారీ.
- ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు.
- మాతా,శిశు సంరక్షణ బాధ్యతల కోసం భార్య ప్రసవానంతరం పురుష ఉద్యోగులకు పది రోజుల సెలవులు.
- ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో శిశు సంరక్షణా కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహం.
- 4258 మంది సెర్ఫ్ సిబ్బంది సర్వీసు క్రమబద్ధీకరణ.
- సాక్షర భారత్ కో ఆర్డినేటర్లు, సేంద్రీయ వ్యవసాయ క్లస్టర్ కార్యకర్తలకు వేతనాల పెంపు.
- లక్షా 20 వేల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసును బట్టి రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు. 16వేల విద్యావాలంటీర్లకు వేతనాలను రూ.12 వేల నుంచి రూ.20 వేలకు పెంపు,12 నెలలకూ వేతనం వర్తింపు, గర్భిణులకు సెలవులు మంజూరు.
- సర్వశిక్షా అభియాన్‌లోని వృత్తి, వ్యాయామ, కళా ఉపాధ్యాయుల వేతనాలు రూ20 వేలకు పెంపు.

## ◆ పోలీసు, హోంగార్డుల సంక్షేమం

- ప్రతిభకనబరచిన కానిస్టేబుళ్లకు ఎస్.ఐ స్థాయికి పదోన్నతికి అవకాశం.
- హోంగార్డుల సర్వీసును రెగ్యులరైజ్ చేయడం ద్వారా వారికి ఉద్యోగ భద్రత.
- కానిస్టేబుళ్లతో సమానంగా ప్రభుత్వ సౌకర్యాలు.
- హోంగార్డులకు ఇళ్ల మంజూరు.

## ◆ డ్రైవర్ల సంక్షేమం

- డ్రైవర్ల సంక్షేమం కోసం డ్రైవర్ల సంక్షేమ బోర్డు, కనీస వేతనం రూ 18 వేలు.
- ప్రతిజిల్లాలో ప్రభుత్వ డ్రైవింగ్ స్కూలు ఏర్పాటు.
- డ్రైవర్లు ప్రమాదంలో మరణిస్తే రూ 10 లక్షలు, సహజమరణానికి రూ5లక్షలు, శాశ్వత అంగవైకల్యానికి రూ. 5 లక్షలు, ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్ సౌకర్యం వర్తింపు.
- జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రతి 100 కిలోమీటర్లకు ఒకటి చొప్పున డ్రైవర్లకు విశ్రాంతి గృహాలు.

## ◆ పెన్షనర్ల సంక్షేమం

- పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి సచివాలయంలో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు.
- గృహ వసతి లేని పెన్షన్‌దారులకు యాభైశాతం రాయితీతో ఇళ్ల మంజూరు.
- ప్రతిజిల్లా కేంద్రంలో సకల సౌకర్యాలతో వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటు.

## ◆ కార్మిక సంక్షేమం

- పారిశుధ్య కార్మికులకు కనీసవేతనం అమలు. వేతనాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు.
- భవన నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వ పరంగా రుసుము చెల్లించి ఇ.ఎస్.ఐ కార్డులు అందజేత.
- కాంట్రాక్టు కార్మికులందరికీ ప్రస్తుత ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ18వేలకు పెంపు.(2009 నుంచి ఇప్పటివరకు పెంచలేదు)
- క్షురకులు, రజకులు తదితర చేతివృత్తుల వారికి విద్యుత్ వాడకం బిల్లును వాణిజ్య కేటగిరి నుంచి గృహ వినియోగ విద్యుత్ కేటిగిరీకి మార్పు.

## ◆ యువజన సంక్షేమం, ఉపాధి

ఏ దేశ అభివృద్ధికైనా యువత పట్టుకొమ్మ. ప్రభుత్వాల నిరంకుశ పోకడల కారణంగా యువత నిరాసక్తతకు, నైరాశ్యానికి గురౌతున్నది. ఇది దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతమాత్రం మంచిది కాదు. యువతలోని సమర్థత, నైపుణ్యాలకు అనుకూలమైన అవకాశాలు కల్పించి తద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తాం. ఈ దిశగా బిజెపి ఈ కింది ప్రతిపాదనలను మీ ముందు ఉంచుతుంది.

- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి 3 నెలల్లో నోటిఫికేషన్ల జారీ.
- అధికారంలోకి వచ్చిన వంద రోజులలో మెగా డి.ఎస్.సి ప్రకటన.
- నిరుద్యోగులకు నెలకు 3,116 రూపాయల నిరుద్యోగ భృతి.
- అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఇంటర్వ్యూ విధానం ఎత్తివేత.
- రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉద్యోగ నియామక పరీక్షలకు ఫీజు రద్దు.
- సుమారు 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు సెక్యూరిటీ లేని రుణాలు.
- 1998 డిఎస్సీలో అర్హత సాధించిన 4,310 మంది అభ్యర్థులకు మానవతా దృక్పథంతో టీచర్ ఉద్యోగాలు.
- అన్ని శాఖలలో ఉన్న ఖాళీలను ప్రకటించి ఉద్యోగ ప్రకటనల క్యాలండర్ రూపకల్పన.
- రాబోయే రోజులలో యువతకు ఉపాధి అవకాశాలను గుర్తించేందుకు తెలంగాణ ఉద్యోగ, ఉపాధి కల్పన కమిషన్ ఏర్పాటు.
- నిరుద్యోగ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు హాజరయ్యేందుకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం.
- పి.జి. చదువుతున్న విద్యార్థులకు నెలకు 3 వేల రూపాయలు, పిహెచ్‌డి విద్యార్థులకు నెలకు 8 వేల రూపాయలు చెల్లించే నూతన స్కాలర్‌షిప్ పథకానికి రూపకల్పన
- టి.పి.ఎస్.సి సమూల ప్రక్షాళన చేసి జవాబుదారితనం, పారదర్శకతకు చర్యలు.
- గ్రామీణ యువతకు వ్యవసాయ అనుబంధ రంగాలలో శిక్షణకు భూదాన్ పోచంపల్లిలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థను విశ్వవిద్యాలయ స్థాయికి పెంపు.
- అసంఘటిత రంగంలో పనిచేస్తున్న యువతకు కనీస వేతనం రూ.18,000 చెల్లించేలా చర్యలు.
- సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత,హెల్త్ కార్డులు, ఇ.ఎస్.ఐ.,పి.ఎఫ్ వంటి సౌకర్యాలు పకడ్బందీగా అమలు.
- ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, హెల్త్‌కార్డులు, కనీస వేతనాల అమలుకు చర్యలు.

## ◆ అమరుల కుటుంబాలు, ఉద్యమకారుల సంక్షేమం

- అమరుల కుటుంబాలకు రూ 10 లక్షల సహాయం.
- జైలుకు వెళ్లిన తెలంగాణా ఉద్యమ కారులకు నెలకు 5,000 రూపాయల పెన్షన్.
- తెలంగాణా రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం. పి.ఎం.ఎ.వై కింద ఇళ్లు.
- ఉద్యమ నేస్తం పథకం కింద స్వయంసహాయక రుణం మంజూరు.
- తెలంగాణా ఉద్యమకారులపై ఇంకా కేసులున్న పక్షంలో తక్షణం ఎత్తివేత.
- తెలంగాణా అమరవీరుల కుటుంబాలకు పదిలక్షల ఆర్థిక సహాయం, తెలంగాణా పోరాటయోధులకు నెలకు 5 వేల రూపాయల పెన్షన్.
- 1969 తెలంగాణ ఉద్యమకారులను రాజకీయ బాధితులుగా గుర్తింపు.

## ◆ సాంఘిక సంక్షేమం

స్వాతంత్ర్యం సాధించిన అనంతరం ఈ ఏడు దశాబ్దాలలో, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆశించిన మేరకు అభివృద్ధి జరగలేదు. 2014 నుంచి కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. భారతీయ జనతాపార్టీ ఇలాంటి చర్యలను కొసాగిస్తూ సామాజికంగా వెనుకబడిన తరగతుల సాధికారత కోసం ఈ కింది చర్యలను ప్రతిపాదిస్తున్నది.

- అర్హులైన పేదలందరికీ ఉచితంగా ఇళ్ల నిర్మాణం. ఇళ్లు నిర్మించి ఇచ్చేవరకు నెలకు రూ 5వేలు అద్దె చెల్లింపు.
- రాష్ట్రంలోని అన్ని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, పబ్లిక్ ప్లేస్‌లలో లీటరు 1 రూపాయకే అటల్ వాటర్ బాటిళ్ల ద్వారా ప్రయాణికులకు సురక్షిత మంచినీరు పంపిణీ.
- బిపిఎల్ కుటుంబాలలోని 55 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు 2,000 రూపాయల పెన్షన్, వితంతువులకు నెలకు 3,000 రూపాయలు పెన్షన్.
- రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ల ఏర్పాటు, వాటికి ప్రతి ఏడాది రూ వెయ్యికోట్లు కేటాయింపు.
- అత్యంత వెనుకబడిన కులాల ఫెడరేషన్ ఏర్పాటు అలాగే కాపు, బలిజ, యాదవ, పద్మశాలి, ముదిరాజ్, మున్నూరుకాపు, గౌడ్‌ల ఫెడరేషన్ ఏర్పాటు.
- దర్జీలు, రజకులు, నాయిబ్రాహ్మణులు, విశ్వకర్మలు, విశ్వబ్రాహ్మణులు తదితర కులాలవారు నిర్వహించే చేతివృత్తులకు కావలసిన విద్యుత్ సబ్సిడీపై సరఫరా.
- పట్టణ మురికివాడలు, గిరిజన ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా
- ప్రతి మండలంలో వయో వృద్ధులకు ప్రత్యేక భవనాలు.
- ప్రతి మండల కేంద్రంలో కల్యాణ మండపం నిర్మాణం. ఉచితంగా వివాహాలకు అవకాశం.
- నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల కొనసాగింపు.
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సంవత్సరానికి 5 లక్షల ఇళ్ల నిర్మాణం.
- కులాలతో నిమిత్తం లేకుండా రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు.
- ప్రతి మండలంలో ఆదర్శ గ్రామానికి రూపకల్పన.
- ఫ్లోరోసిస్ బాధితులకు నెలకు 3000 రూపాయలు పెన్షన్.
- పేదలకు పండగ కానుక కింద వివిధ పండగలకు పండగ సరుకులు ఉచితంగా అందించే ఏర్పాటు.
- రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల మహిళలందరికీ ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు. పొగలేని వంటిల్లు సాకారం.
- అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజన తెగల అభివృద్ధికి ప్రత్యేక నిధి.
- దేవదాసీల పునరావాసానికి ఆర్థికసాయం, పెన్షన్ సదుపాయం.
- న్యాయవాదులు, డాక్టర్లు, ఇతర వృత్తులవారికి హౌసింగ్ బోర్డుల ఏర్పాటు.
- మహిళా స్వయం సహాయక బృందాలకు రుణ సదుపాయం పెంపు.

- వృద్ధులకు కనీస వైద్యం, కౌన్సిలింగ్ వంటి సదుపాయాలతో ప్రతిజిల్లాలో గెరియాట్రిక్ కేంద్రాలు.
- వృద్ధులకు కుటుంబ హింసనుంచి రక్షణకు చర్యలు, ఇందుకు అనుగుణంగా పటిష్ఠ చట్టాలు.
- ముద్రా యోజన కింద ఆటోడ్రైవర్లు, చిన్న వ్యాపారులకు అవగాహన కల్పించి ముద్రా రుణాలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సాహం.
- ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలలో మరణించే ఎస్.సి, ఎస్.టి, ఒబిసిల విషయంలో వారి కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థికసహాయం.
- అనాథలు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు.
- దత్తత నిబంధనలు సులభతరం చేయడం, అనాధ పిల్లల దత్తతకు ప్రోత్సాహం.
- ఎస్.సి,ఎస్‌టి,బిసి,మైనారిటీ, ఇ.బి.సి కేటగిరీకి చెందిన న్యాయవాదులు పుస్తకాలు, వృత్తిపరమైన పత్రికలు కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం.
- ఎస్.సి.ఎస్‌టి.బి.సి, మైనారిటీ, ఇబిసిలకు స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణ నిచ్చేందుకు ప్రతి జిల్లాలో శిక్షణ కేంద్రాల ఏర్పాటు.
- ఎస్.సి,ఎస్.టి సబ్‌ప్లాన్ పకడ్బందీగా అమలు, నిధుల సక్రమ వినియోగం.
- ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం పౌష్టికాహార పాకెట్లు పంపిణీ.
- బయట రాష్ట్రాలనుంచి వచ్చి స్థిరనివాసం ఏర్పరుచుకున్న వారికి వారి స్వరాష్ట్రంలోని కుల ధృవీకరణ పత్రం ఆధారంగా ఈ రాష్ట్రంలో వర్తించే రిజర్వేషన్ ప్రకారం కులధృవీకరణ పత్రం జారీ.

## ◆ దివ్యాంగుల సంక్షేమం

- దివ్యాంగులకు నెలకు 3,000 రూపాయల పెన్షన్. కదలలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు సేవలు అందించే సహాయకులలో ఒకరికి నెలకు 3,000 రూపాయల భృతి.
- దివ్యాంగులకు, సకలాంగులకు మధ్య జరిగే వివాహాలకు ప్రోత్సాహకాన్ని రూ. 2,00,116లకు పెంపు.
- దివ్యాంగులకు ఉచితంగా అవసరమైన పరికరాల పంపిణీ.
- ప్రతి మండలంలో దివ్యాంగులకు ప్రత్యేక భవనాలు.
- దివ్యాంగులకు ప్రత్యేక రుణాలు.
- పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో దివ్యాంగులకు ర్యాంపు సదుపాయం.
- దివ్యాంగులకు విద్య, ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ల అమలు. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ.
- దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి అంధులకు మెటీరియల్ అందుబాటులో ఉంచడం.
- పి.హెచ్.డి చేస్తున్న దివ్యాంగులైన విద్యార్థులకు ఫెలోషిప్స్ అమలు.

## ◆ వెనుకబడిన తరగతుల సంక్షేమం

- వెనుకబడిన కులాల కార్పొరేషన్‌కు ప్రతి సంవత్సరం 5000 కోట్ల రూపాయలు కేటాయింపు.
- క్షురకులు, తదితర చేతివృత్తుల వారికి విద్యుత్ వాడకం బిల్లును వాణిజ్య కేటగిరి నుంచి గృహ వినియోగ విద్యుత్ కేటిగిరీకి మార్పు.
- రజకులకు దోభీఘాట్ల స్థలాలు కేటాయించి ఉచితంగా బోర్లతో పాటు సబ్సిడీతో విద్యుత్ సరఫరాకు చర్యలు.
- ఇస్త్రీ చేసే ఆధునిక పరికరాలను రజకులకు సబ్సిడీపై పంపిణీ.
- రజకులను ఎస్.సి కేటగిరిలో, వాల్మీకి బోయలను ఎస్.టి జాబితాలో చేర్చేందుకు అధ్యయనం.
- మత్స్య సంపద పెంపు, గంగపుత్రుల అభివృద్ధికి నాణ్యమైన చేపపిల్లల కొనుగోలుకు సహకార సంఘాలకు చెరువు విస్తీర్ణంపై హెక్టారుకు 5000 రూపాయల చెల్లింపు.
- మత్స్య మిత్ర మహిళా గ్రూపులకు రెండు లక్షల రూపాయల రివాల్వింగ్ ఫండ్.
- అన్ని చేతి వృత్తుల వారికి సబ్సిడీ ధరలో పనిముట్లు అందించి వ్యాపార అవసరాలకు తక్కువ వడ్డీతో రుణాలు.
- నేత, గీత, రజక, క్షౌర, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారులు తదితర కులవృత్తులలోని 55 సంవత్సరాలు దాటిన వారికి నెలకు 3000 రూపాయలు పెన్షన్.
- దామాషా పద్ధతిలో బిసి లకు రిజర్వేషన్లు నిర్ణయించే అధికారాలు రాష్ట్రాలకే కల్పించే విధంగా కేంద్రాన్ని ఒప్పించడం.
- ప్రభుత్వం తొలగించిన 26 బిసి కులాలను తిరిగి బిసి జాబితాలో చేర్చడం.
- ప్రతి సంవత్సరం రూ 5వేల కోట్లతో బిసి ఉప ప్రణాళిక అమలు.
- మాదాసి కురువలను ఎస్.సి. జాబితాలో కల్పడంలో ఉన్న అడ్డంకులు తొలగింపు.
- ప్రస్తుతం ఉన్న 11 బిసి ఫెడరేషన్‌లతో పాటు, గతంలో రద్దుచేసిన మరో 6 ఫెడరేషన్‌లను పునరుద్ధరించి ఒక్కోదానికి 100 కోట్ల రూపాయల కేటాయింపు.
- ఎం.బి.సిల ప్రకటనతోపాటు రూ.1000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు.
- కేంద్రం తరహా రాష్ట్రంలో చట్టబద్ధతతో కూడిన బిసి కమిషన్ ఏర్పాటు.
- గోత్రాల కులస్థులను బి.సి జాబితాలో చేర్చడానికి బి.సి కమిషన్‌కు నివేదన.
- ముదిరాజ్, గంగపుత్రుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి.
- మేదర వృత్తిలో ఉన్నవారి అభ్యున్నతి కోసం వెదురును వ్యవసాయ ఉత్పత్తిగా పరిగణించడం.

### గొల్ల కురుమల సంక్షేమం

- గొల్ల కురుమలకు ఆర్థిక సహకార సంఘం ఏర్పాటు చేసి గొర్ల పెంపకం అభివృద్ధి, మాంస శుద్ధి కేంద్రాల ఏర్పాటు.
- ఎన్.సి.డి.సి ద్వారా ఇచ్చే గొర్రెల యూనిట్‌కు సబ్సిడీని రూ20 వేల నుంచి రూ 50 వేలకు పెంపు. గొర్రెల బీమా పథకం ఆన్‌లైన్ ద్వారా కాకుండా స్థానికంగా అమలు.
- ఒగ్గు కళాకారులకు నెలకు రూ 3వేల పెన్షన్.

- 55 సంవత్సరాలు నిండిన గొర్లకాపరులకు నెలకు రూ 3వేలు పెన్షన్.
- చేనేత నుంచి ఉన్ని పరిశ్రమను వేరు చేసి ఉన్ని కార్పొరేషన్ ఏర్పాటు.
- గొల్ల కురుమలకు సెమీ నొమాడిక్ రిజర్వేషన్ వర్తింప చేసేందుకు చర్యలు.

**ఆరెకటికల సంక్షేమం**

- ఆరె కటికలకు ప్రతిజిల్లాలో ప్రత్యేక భవన నిర్మాణం.
- ఆరె కటికలకు ప్రత్యేక కార్పొరేషన్, రూ. 3వేల పెన్షన్.
- హైదరాబాద్ జియాగూడ కబేళా ఆధునీకరణ.

## ◆ చేనేత కార్మికుల సంక్షేమం

- చేనేత కార్మికులకు ఇంటిసదుపాయం,మగ్గం కోసం వర్క్‌షెడ్.
- థ్రిఫ్ట్‌ఫండ్ (18 శాతం) పథకం అమలు.
- వ్యక్తిగత, చేనేత సహకార సంఘాల రుణమాఫీ.
- సబ్సిడీపై నూలు, రంగుల పంపిణీ.
- అధునాతన మగ్గాలను ఉచితంగా పంపిణీ.
- చేనేత కార్మికులకు జీవిత బీమా, ఆరోగ్యబీమా.
- వివిధ పండగలకు పేదలకు పంచే, చీరలు, వస్త్రాలను, ప్రభుత్వ విభాగాలకు అవసరమైన యూనిఫారం లను చేనేత సహకార సంఘాల నుంచి కొనుగోలు.
- వరంగల్‌లో ఏర్పాటవుతున్న టెక్స్‌టైల్ పార్కుకు అనుబంధంగా సిరిసిల్ల, గద్వాల, ఇతర ప్రాంతాలలో చేనేత హబ్‌ల ఏర్పాటు.
- చేనేత కార్మికుల పిల్లలకు కె.జి నుంచి పి.జి వరకు ఉచిత విద్య.
- చేనేత పరికరాలు, ముడిసరుకు కొనుగోలుకు 3 లక్షల రూపాయల వరకు సబ్సిడితో కూడిన రుణసదుపాయం.
- చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి, రీసర్వే జరిపి జియోట్యాగ్ పద్ధతి అమలు.
- చేనేత కమిషన్ ఏర్పాటు.
- చేనేత బజార్లు ఏర్పాటు.

**మర మగ్గాల కార్మికుల కోసం**

- మర మగ్గాల కార్మికులకు జీవిత బీమా, ఆరోగ్య బీమా.
- మరమగ్గాలకే ప్రభుత్వ యూనిఫామ్ ఆర్డర్లు.
- పాత మరమగ్గాల స్థానంలో అధునాతన మరమగ్గాల పంపిణీ.
- మర మగ్గాల కార్మికులకు గృహ వసతి.
- మర మగ్గాల కార్మికుల పిల్లలకు కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య.

## ◆ గీత కార్మికుల సంక్షేమం

- గీత వృత్తిని పరిశ్రమగా గుర్తింపు.
- తాటి చెట్టు ఎక్కే ప్రతి గీత కార్మికునికి 50 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు 3000 రూపాయల పెన్షన్.
- గీత వృత్తిని ఆబ్కారీశాఖ నుంచి తొలగించి గీత కార్పొరేషన్‌కు అనుసంధానం.
- గీత వృత్తిదారుల లైసెన్సు కాలాన్ని 15 సంవత్సరాలకు పెంపు.
- మూడు రకాల పన్నుల విధానం రద్దు, ఒకే విధానం అమలు.
- కేరళ, తమిళనాడు తరహాలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి తాటి, ఈత ఉత్పత్తుల తయారీలో యువతకు శిక్షణ,ఉపాధి.
- చెట్టుపై నుంచి పడిన గీతకార్మికుడి కుటుంబానికి 10 లక్షలరూపాయల సహాయం.
- గీత కార్మికుడు మరణిస్తే అతడి భార్యకు పెన్షన్.
- ప్రతి సొసైటీకి చెట్లు పెంచుకోవడానికి 10 ఎకరాల భూమి కేటాయింపు.

## ◆ దర్జీకార్మికుల సంక్షేమం

- దర్జీ కార్మికులకు సబ్సిడీపై ఆధునిక కుట్టుమిషన్‌ల పంపిణీ.
- దర్జీ కార్మికులకు ఇళ్లనిర్మాణం.
- వయసు పైబడిన దర్జీకార్మికులకు పెన్షన్ సదుపాయం.
- దర్జీ కార్మికులకు వృత్తిపరమైన నైపుణ్యం పెంచుకునేందుకు శిక్షణ.
- దర్జీ కార్మికులకు హామీలేని రుణాలు.

## ◆ బీడీ కార్మికుల సంక్షేమం

- బీడీ కార్మికులు, టేకేదారులకు నెలకు 2000 రూపాయల పెన్షన్.
- ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా.
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు.
- బీడీ కార్మికుల ఆరోగ్య సంక్షేమం, బీడీ కార్మికుల పిల్లలకు ఉచిత విద్య.

## ◆ షెడ్యూలు కులాల సంక్షేమం

- ఎస్సీల ఎ,బి,సి,డి వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంది. వర్గీకరణ అధికారాలను రాష్ట్రాలకే అప్పగించేలా కేంద్రాన్ని ఒప్పించేందుకు చర్యలు.
- డప్పు కళాకారులు, చెప్పులు కుట్టేవారికి ప్రతి నెలా 3 వేల రూపాయల పెన్షన్.
- షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం కేటాయించిన భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించడం.

- హైదరాబాద్ నగరంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 130 అడుగుల విగ్రహం ఏర్పాటు.
- లిడ్‌క్యాప్‌ను పునరుద్ధరించి వాటి ఉత్పత్తులు ప్రభుత్వం కొనుగోలుకు చర్యలు.
- షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం కేటాయించిన భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు.
- ఎస్.సి.ఉపకులాలకు మండల రెవిన్యూ కార్యాలయాల నుంచే కులధృవీకరణ పత్రాల మంజూరు.
- కాటికాపరులకు ఆరోగ్య కార్డులు, 55 సంవత్సరాలు దాటిన వారికి రూ 3వేలు పెన్షన్, పదిలక్షల జీవితభీమా.

## ◆ షెడ్యూలు తెగల సంక్షేమం

- పేద గిరిజన కుటుంబాలకు వంద యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సదుపాయం.
- గిరిజన అటవీ ఉత్పత్తులకు బోనస్.
- కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు గిరిజన ప్రాంతాలలో ధాన్యాగారం ఏర్పాటు.
- జనాభా దామాషా ప్రకారం గిరిజనుల రిజర్వేషన్ల పెంపు.
- తాండా పంచాయితీలను రెవిన్యూ గ్రామాలుగా గుర్తింపు.
- కొమురం భీం జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపు.
- అన్ని గిరిజన తండాలకు విద్యుత్ సౌకర్యం.
- గిరిజన యువతకు ఉద్యోగ, పోటీ పరీక్షలలో ప్రత్యేక శిక్షణకు ప్రతి జిల్లాలో స్టడీ సెంటర్ ఏర్పాటు.
- గిరిజన తండాలలో ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, స్థానిక యువతకు పారామెడికల్ శిక్షణ.
- గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు, గిరిజనుల ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు సహకారం.
- మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తింపునకు కృషి.
- సేవాలాల్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపు, తీజ్ పండుగకు జాతీయ గుర్తింపునకు కృషి.
- ప్రతి తాండాలో గ్రామ సేవాలాల్ భవన్ నిర్మాణం, ఆదివాసీ ప్రాంతాలలో కొమురం భీం సంక్షేమ కేంద్రాల ఏర్పాటు.
- రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్‌యాక్ట్ 2006కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 5 లక్షల ఎకరాల భూ యాజమాన్య హక్కు అర్జీల సానుకూల పరిష్కారం.
- కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన దానికి అదనంగా ఖమ్మంలో మరో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- ఖమ్మం, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ఆదిలాబాద్ జిల్లాలకు అదనంగా నిధులు కేటాయించి అభివృద్ధి.
- గిరిజనులు తమ సహజ ఆవాసాల నుంచి నిర్వాసితులు కాకుండా చర్యలు. భారీ ప్రాజెక్టులు, పరిశ్రమల కారణంగా గిరిజనుల తరలింపు అనివార్యమైన పక్షంలో కేంద్రచట్టాలు ఖచ్చితంగా అమలు. గిరిజనుల రక్షణ,పునరావాసానికి చర్యలు.
- ప్రతి జిల్లాలో గిరిజన భవనాన్ని నిర్మించి గిరిజన సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధికి తోడ్పాటు.

- వెదురు, బీడీ ఆకు సేకరణను మైనర్ అటవీ ఉత్పత్తులుగా గుర్తింపు.
- ఐటిడిఏ ల బలోపేతం.
- నాన్ ఎస్.టి ఉద్యోగులు, వారి పిల్లలకు పొరుగు జిల్లాలో స్థానికులుగా హోదా.
- మాలీలకు ఎస్.టి.లుగా గుర్తింపునకు చర్యలు.

## ◆ మైనారిటీ సంక్షేమం

- కేంద్ర ప్రభుత్వ పథకాలైన సీకో ఔర్ కమావో,నయా మంజిల్, పడో పరదేశ్, నయా రోష్నీ తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తాం.
- వక్ఫ్‌బోర్డు భూముల పరిరక్షణ.
- మదరసాలలో కంప్యూటర్ శిక్షణ, నైపుణ్య శిక్షణ సౌకర్యం.
- మైనారిటీలకు పోటీ పరిక్షలకు మెరుగైన శిక్షణ.
- స్వయం ఉపాధికి హామీ, వడ్డీలేని రుణాలు.
- మదర్సాలలో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ, క్రమం తప్పకుండా వైద్య పరీక్షల నిర్వహణ.

## ◆ సింగరేణి కార్మికుల సంక్షేమం

- సింగరేణిలో 20 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు.
- సింగరేణిలో నూరుశాతం కారుణ్య నియామకాల అమలు.
- సింగరేణి సిబ్బందికి రూ 15 లక్షల గృహనిర్మాణ అడ్వాన్సు, నేరుగా సింగరేణి నుంచే చెల్లించే ఏర్పాటు. అతి తక్కువ వడ్డీతో నెలవారీ వాయిదాల రికవరీ.
- కోల్‌బెల్ట్ ఏరియాలో కోల్ కారిడార్ ఏర్పాటు చేసి అనుబంధ పరిశ్రమల ఏర్పాటు.
- సింగరేణి గని కార్మికుల పెన్షన్ విధానం సవరణ. వేతన సవరణతోపాటు పెన్షన్ సవరణ.
- కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇచ్చినట్టుగా సింగరేణి కార్మికులకు మొబైల్‌ఫోన్, 200 కాల్స్ వరకు నెలవారీ గ్రూప్‌కనెక్టివిటీ ఉచితం.
- రామగుండం ప్రాంతంలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- సింగరేణిచే గ్రామాలను దత్తత తీసుకునేలా చేసి వాటి అభివృద్ధి.
- సింగరేణి ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి ఆరోగ్య కార్డులు.
- సింగరేణి ప్రాంతంలోని నాలుగు ప్రాంతాలలోనూ నాలుగు మెడికల్‌కాలేజీల ఏర్పాటు.
- భూగర్భ బగ్గుగనులు ప్రారంభిస్తాం.
- భూ నిర్వాసితులకు చట్టపరంగా దక్కవలసిన అన్ని హక్కులూ అమలు చేస్తాం.
- కాంట్రాక్టుకార్మికులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనాల చెల్లింపు.

- గని కార్మికులకు ఐటి స్లాబ్ పెంచేలా కృషి.
- సింగరేణి విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో మైనింగ్ పాలిటెక్నిక్ కాలేజీల ఏర్పాటు.
- సింగరేణి ప్రాంతంలోని ముఖ్యపట్టణాలలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కృషి.
- సింగరేణి ప్రాంతంలో వృధాగా ఉన్న స్థలాలను పదవీ విరమణ చేసిన ఇళ్లులేని కార్మికులకు కేటాయింపు.
- ఇళ్ల నిర్మాణానికి రుణసదుపాయం, రూ6 లక్షల రుణంపై వడ్డీ మినహాయింపు.
- కార్పొరేట్ సామాజిక బాధ్యతా నిధులు(సిఎస్ఆర్) పరిసర గ్రామాల అభివృద్ధికి కేటాయింపు.
- ఆబ్సెంటిజమ్ పేరుమీద ఉద్యోగాలనుంచి తొలగించిన వారికి ఒకసారి అవకాశం ఇచ్చి మానవతా దృక్పథంతో తిరిగి విధులలోకి తీసుకునేందుకు చర్యలు.
- రామగుండంలో ఇఎస్.ఐ ఆస్పత్రి.
- సింగరేణి 11 డివిజన్‌లలో కేంద్రప్రభుత్వం తరఫున పర్యవేక్షణ కోసం లయజాన్ ఆఫీసర్ల నియామకం.
- పారిశ్రామిక ప్రాంతాలలో ఆటోనగర్‌ల ఏర్పాటు.
- సింగరేణి వ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత కోసం ఆరుకోట్ల మొక్కలు నాటేందుకు చర్యలు.
- హైదరాబాద్‌లో సింగరేణి సిటీ ఏర్పాటు, కార్మికులకు సొసైటీ ద్వారా స్థలాల కేటాయింపు.
- విశ్వకర్మ జయంతిని సింగరేణిలో అధికారికంగా నిర్వహణ.
- సింగరేణి వ్యాప్తంగా గల ఆస్పత్రులను సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్పు.
- భూపాల పల్లి కేంద్రంగా పర్యాటక హబ్ ఏర్పాటు.

## ◆ అడ్వకేట్ల సంక్షేమం

- జూనియర్ న్యాయవాదులకు 5 సంవత్సరాల వరకు నెలకు 7,000 రూపాయల స్టైఫండ్.
- న్యాయవాదుల సంక్షేమానికి 500 కోట్ల రూపాయల కేటాయింపు, బార్ కౌన్సిల్‌కు సంవత్సరానికి రూ10 కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్.
- రాష్ట్రంలో అడ్వకేట్స్ అకాడమీ ఏర్పాటు చేసి యువ న్యాయవాదులకు శిక్షణ.
- కిందిస్థాయిలో న్యాయస్థానాల సంఖ్యను పెంచడం ద్వారా కేసుల సత్వర పరిష్కారం.
- అన్ని కోర్టు ఆవరణలలో కక్షిదారులకు మౌలిక సదుపాయాలు.
- న్యాయవాదులందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల మంజూరు.

## ◆ ఎన్.ఆర్.ఐలు, గల్ఫ్‌బాధితుల సంక్షేమం

- తెలంగాణా ఎన్.ఆర్.ఐ, గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లేవారికి నూతన విధాన రూపకల్పన.
- గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం 1000కోట్ల రూపాయల నిధి ఏర్పాటు.
- విదేశాలలో మరణించిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా.
- నకిలీ ఏజెంట్ల మోసాలు అరికట్టడానికి ప్రత్యేక నిఘా.

## ◆ ఆటో డ్రైవర్ల సంక్షేమం

- రూ.1000 కోట్లతో ఆటోడ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు.
- ఇళ్లులేని ఆటోడ్రైవర్లకు ఇళ్ల మంజూరు.
- హైదరాబాద్‌లో ఆటోడ్రైవర్స్ సంక్షేమ భవనం ఏర్పాటు.
- ఆటో డ్రైవర్లందరికీ లైసెన్సుల మంజూరుకు సులభతర విధానం అమలు.
- ప్రమాద బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లింపు.
- ఆటోడ్రైవర్ల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల కేటాయింపు.
- 15 సంవత్సరాలు దాటిన ఆటోల స్థానంలో సబ్సిడీతో కొత్త ఆటోల పంపిణీ.

## ◆ జర్నలిస్టుల సంక్షేమం

- జర్నలిస్టుల సంక్షేమ నిధికి ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల బడ్జెట్.
- జర్నలిస్టులకు జిల్లా, మండల కేంద్రాలలో ఇంటి స్థలాల కేటాయింపు, జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు.
- తెలంగాణా రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ బస్సులలో జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సదుపాయం.
- హైదరాబాద్‌లో జర్నలిస్టులకు ఉచిత మెట్రోరైలు ప్రయాణసౌకర్యం.
- పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు జిల్లా కమిటీలు.
- జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం.
- అర్హులైన అందరు జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు.
- మీడియా అకాడమీకి మరిన్ని నిధులు.
- పది సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన జర్నలిస్టులకు నెలకు 5వేల రూపాయల గౌరవ వేతనం మంజూరు.
- కార్పొరేట్ ఉచిత వైద్య సదుపాయం.
- జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విశ్వవిద్యాలయం, మీడియా రంగంలో పరిశోధనలకు పెద్దపీట.
- గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వారు పనిచేసే పత్రికతో సంబంధం లేకుండా నెలకు 3 వేల రూపాయలు చెల్లింపు.
- ప్రమాదంలో లేక సహజ మరణంపాలైన జర్నలిస్టు కుటుంబానికి రూ10 లక్షల ఆర్థిక సహాయం.
- ప్రతి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు అన్ని వసతులతోకూడిన ప్రత్యేక భవన నిర్మాణం.

## ◆ శివసత్తుల సంక్షేమం

- శివసత్తులను పూజారిణులుగా గుర్తించి నెలకు రూ2000 పెన్షన్ మంజూరు.
- గ్రామదేవతలను పూజించే శివసత్తుల సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి చర్యలు.

## ◆ మహిళా శిశు సంక్షేమం

- దేశంలో శ్రీ నరేంద్రమోడీ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాల ప్రయోజనం రాష్ట్రంలో పాక్షికంగా అందుతోంది. రాష్ట్రంలో మహిళా,శిశు సంక్షేమం విషయంలో భారతీయ జనతాపార్టీకి పూర్తి అవగాహన ఉంది. శిశు, మహిళా ఆరోగ్య రక్షణకు, ఒక మంచి వాతావరణంలో శిశువులు పెరగడానికి వారికి పౌష్టికాహారం అందించడానికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని భారతీయ జనతాపార్టీ భావిస్తూ కింది హామీలు ఇస్తున్నది.
- కల్యాణలక్ష్మి పథకంతోపాటు పేద మహిళలకు వివాహ సమయంలో ఒక తులం బంగారు మంగళసూత్రం.
- రాష్ట్ర మంత్రివర్గంలో మహిళలకు సముచిత ప్రాధాన్యం.
- బాల్యవివాహాలు, డ్రాపవుట్లను నిరోధించేందుకు గ్రామీణ పేద బాలికలకు 7 వతరగతి నుంచి ఇంటర్ వరకు నెలకు వెయ్యిరూపాయలు స్కాలర్‌షిప్ మంజూరు.
- ప్రతి జిల్లాలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల ఏర్పాటు.
- స్వయం సహాయక బృందాలకు రూ 5లక్షల వరకు వడ్డీలేని రుణాలు,స్మార్ట్‌ఫోన్‌లు.
- నిఖా హలాల, నిఖా ముతాహ్ వంటి పద్ధతులను అరికట్టేందుకు చర్యలు.
- బాల్యవివాహాలు, బలవంతపు వివాహాలను అరికట్టేందుకు గట్టి చర్యలు.
- బి.పి.ఎల్ వర్గాలకు చెందిన మహిళలకు బయో డిగ్రేడబుల్ ఉచిత శానిటరీ నాప్‌కిన్‌ల సరఫరా.
- మహిళాసాధికారతకు మహిళా శక్తి కేంద్రాల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పన.
- అసంఘటిత రంగంలోని మహిళా శ్రామికులకు ప్రసూతి అనంతరం వేతన పరిహారం చెల్లింపు.
- మహిళా శ్రామికులకు ఆరోగ్యకార్డులు.
- ప్రతి జిల్లాలో మహిళా పారిశ్రామిక వాడ ఏర్పాటు.
- మహిళలకు స్వీయ రక్షణ విషయంలో తగిన శిక్షణ నిచ్చేందుకు ప్రతిజిల్లాలో శిక్షణ కేంద్రం.
- మొబైల్ ఫోన్‌లో సురక్ష బటన్ ఏర్పాటు చేసి, అత్యవసర సమయాలలో దాని ద్వారా సమీప పోలీసులకు సమాచారం అందే ఏర్పాటు.
- వితంతువుల కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు.
- బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు పటిష్ట చర్యలు, బాలల పునరావాస కేంద్రాలు పెంపు.
- గ్రామీణ ప్రాంత పేద మహిళలకు పౌష్టికాహార లోపం లేకుండా చూసేందుకు పౌష్టికాహార పాకెట్లు సరఫరా.

## ◆ పారిశ్రామిక రంగం,ఎం.ఎస్.ఎం.ఇ

రాష్ట్రంలో టి.ఎస్.ఐపాస్ ద్వారా పరిశ్రమలకు ఊతమిస్తామని ఊదరగొట్టిన రాష్ట్రప్రభుత్వం సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలను దారుణంగా నిర్లక్ష్యం చేసింది.ఖాయిలాపడ్డ పరిశ్రమలను ఆదుకోవడంలో, కొత్త పరిశ్రమలను తీసుకురావడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైంది. ప్రభుత్వం పారిశ్రామిక రంగం ద్వారా యువతకు కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పించ లేక పోయింది. అనేక రాష్ట్రాలలో ప్రపంచస్థాయిలో పారిశ్రామిక రంగాన్ని తీర్చిదిద్దిన అనుభవంగల భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పారిశ్రామికరంగం అభివృద్ధికి కింది చర్యలు సంకల్పించింది.

- వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు కేటాయింపులు రూ2,000 కోట్లకు పెంపు.
- ఎం.ఎస్.ఎం.ఇ కి ఇచ్చే రుణాలకు 4 శాతం వరకు వడ్డీ సబ్సిడీ.
- ఖాయిలాపడిన సంస్థల పునరుద్ధరణకు 2,000 కోట్ల రూపాయలతో నిధి, ప్రభుత్వం పునరుద్ధరించే సంస్థలలో కార్మికులకు భాగస్వామ్యం.
- ఇంధనం,నీటి బిల్లులు, ఆస్తిపన్ను, అభివృద్ధి చార్జీలు,స్టాంప్, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ చార్జీల విషయంలో ప్రస్తుతం రీ ఇంబర్స్ చేస్తున్న మొత్తానికి బదులు ఆమేరకు చార్జీల రద్దు.
- రూ 20 లక్షల రూపాయల వరకు ఎం.ఎస్.ఎం.ఇ లకు పెట్టుబడి సబ్సిడీ.
- సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ఉచిత విద్యుత్ సదుపాయం.
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక క్లస్టర్లను మహిళా పారిశ్రామిక వేత్తలకోసం ఏర్పాటు.
- ఎం.ఎస్.ఎం.ఇ. లకు బకాయిల పరిష్కారానికి ఒక వెబ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదుల పరిష్కార వేదిక.
- పూర్వపు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ఇంక్యుబేటర్ సెంటర్ల ఏర్పాటు,200 కోట్లతో ఒక వెంచర్ కాపిటల్‌ఫండ్ ఏర్పాటు.
- రాష్ట్రంలో ఆయా ప్రాంతాలకు తగిన పారిశ్రామిక క్లస్టర్లు, డిజిటల్ మార్కెటింగ్ సెల్‌ల ఏర్పాటు.
- నైపుణ్య శిక్షణ అభివృద్ధి కార్పొరేషన్ తో అనుసంధానమై ఆయా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను ఆయా పరిశ్రమల వద్దే శిక్షణ ఇప్పించే ఏర్పాటు.
- పారిశ్రామిక రంగంలో సాంకేతిక అభివృద్ధి కోసం టెక్నికల్ కన్సల్టెన్సీ సెల్ ఏర్పాటు.
- రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక బోర్డు ఏర్పాటు, ట్రేడ్ లైసెన్సు వ్యవస్థ రద్దు.
- పారిశ్రామిక వాడలకు సమీపంలో కార్మికులకు ఇళ్ల నిర్మాణం.
- టి-మార్ట్‌ల ఏర్పాటు ద్వారా నిత్యావసర సరకుల అమ్మకం.

## ◆ మౌలిక సదుపాయాలు

తెలంగాణా వేగవంతంగా అభివృద్ధి కావాలంటే మౌలిక సదుపాయాలు తప్పనిసరి. అయితే గత కొన్ని దశాబ్దాలుగా ఈ రంగం నిర్లక్ష్యానికి గురౌతూ వచ్చింది. తాత్కాలిక ప్రాతిపదికపై ఏవో కొన్ని చర్యలతో సరిపెట్టే ధోరణి కొనసాగుతోంది. ఈ పరిస్థితులను అర్థం చేసుకున్న భారతీయ జనతాపార్టీ పరిస్థితిని చక్కదిద్దేందుకు కింది హామీలను ఇస్తోంది.

- రాష్ట్రవ్యాప్తంగా నగరాలలో, పట్టణాలలో నెలకు 1రూపాయకే పుష్కలంగా నల్లాల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా
- ఉడాన్ పథకం కింద అన్ని పూర్వపు ఉమ్మడి జిల్లాలలో విమానాశ్రయాల అభివృద్ధి
- శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణ. విమానాశ్రయానికి ఆదివాసీ యోధుడు కొమురం భీం పేరు.
- ఎగుమతులను ప్రోత్సహించేందుకు డ్రై పోర్టుల ఏర్పాటు.
- పెట్రోలు,డీజిల్ మీద వ్యాట్‌ను కుదించి పెట్రోలు డీజిల్‌పై కనీసం 10 రూపాయలు తగ్గింపు.
- రాష్ట్ర రాజధానితో అన్ని జిల్లాల అనుసంధానానికి రోడ్డు సదుపాయం.

- అన్ని జిల్లాల ప్రధాన రోడ్లు రాష్ట్ర జాతీయరహదారుల స్థాయికి పెంపు.
- రాష్ట్ర రోడ్లపై ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా పనులు చేపట్టడానికి రోడ్‌సేఫ్టీ ఫండ్ ఏర్పాటు.
- ఇంధనంతోను, విద్యుత్‌తోనూ నడిచే హైబ్రిడ్ వాహనాలను ప్రజారవాణా వ్యవస్థలో కొనుగోలుకు చర్యలు.
- పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కంపెనీలకు సోలార్‌పానళ్ళు, అందుకు సంబంధించిన పరికరాలను యాభై శాతం సబ్సిడీతో కేటాయింపు.
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా నీటి పంపిణీకి వీలుగా వాటర్‌గ్రిడ్ ఏర్పాటు.
- రాష్ట్రంలోని అన్ని పెండింగ్ నీటిపారుదల, ప్రధాన రోడ్డు ప్రాజెక్టులు సకాలంలో పూర్తికి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం.
- గుడిసెల రహిత, మురికివాడల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద చర్యలు.
- రాష్ట్రంలోని మహానగరాలకు చుట్టుపక్కల, నగరాల వెలుపల చెత్తశుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసి ఆధునిక పద్ధతిలో శుద్ధి. దానికి అనుబంధంగా విద్యుత్, స్వచ్ఛ ఇంధనాల ఉత్పత్తి.
- ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలలో సురక్షిత మంచినీటి సరఫరా.
- అన్ని పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పూర్తికి రైల్వే మంత్రిత్వ శాఖతో సమన్వయం.
- రైల్వే ప్రాజెక్టులకు అవసరమైన నిధుల సేకరణకు స్టేట్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా బాండ్ల జారీ. హైదరాబాద్–ఆదిలాబాద్, హైదరాబాద్–వరంగల్, హైదరాబాద్–కరీంనగర్, హైదరాబాద్–నాగార్జునసాగర్, హైదరాబాద్–శ్రీశైలం మార్గాలలో పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు.

## ◆ గ్రామీణాభివృద్ధి

మహాత్మాగాంధీ,పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పారు. అయితే గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రప్రభుత్వం పల్లెలను నిర్లక్ష్యం చేస్తూ పల్లెప్రజలు నగరాలకు వలసపోయేట్టు చేస్తున్నది. ఇలాంటి పరిస్థితులలో గ్రామాలను అన్ని వసతులతో అభివృద్ధిచేస్తూ వాటిని స్వయం పోషకాలుగా, స్వయం సమృద్ధితో మనగలిగే దిశగా భారతీయజనతాపార్టీ ఈ కింది చర్యలు ప్రతిపాదిస్తున్నది..

- ప్రతి గ్రామ పంచాయితీకి ఒక బ్యాంకు బ్రాంచి ఉండే సదుపాయం.
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కార్యకలాపాలతో పూర్తి స్థాయిలో అనుసంధానం.
- గ్రామీణాభివృద్ధి గ్రామీణ ఉపాధి అవకాశాల పెంపునకు పండిట్‌దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- రాష్ట్రప్రభుత్వం ద్వారా స్థానిక సంస్థలకు కేటాయించే బడ్జెట్‌ను రెట్టింపు చేసేందుకు చర్యలు.
- ప్రతి గ్రామపంచాయితీలో బేసిక్ కంప్యూటర్ లిటరసీ సెంటర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా గ్రామీణ యువతకు శిక్షణ.
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే పథకాల విషయంలో ప్రజలకు సహాయపడేందుకు మొబైల్ జన సంపర్క్ కేంద్రాలు ప్రతి మండలంలో ఏర్పాటు.
- గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పటిష్ట చర్యలు.

- గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుతం అమలౌతున్న గ్రామీణాభివృద్ధి పథకాలను ఒకే గొడుగు కిందికి తెచ్చేందుకు చర్యలు.
- తాగునీరు, పారిశుధ్యం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యుత్‌సరఫరా, వైద్య మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు.
- వైఫై, కామన్ రిసోర్స్ సెంటర్ వంటి సదుపాయాలతో స్మార్ట్‌విలేజ్ కార్యక్రమం అమలు.
- స్థానిక సంస్థల ఆదాయవనరులు పెంచేందుకు వాటికిగల పన్ను విధింపు అధికారాల విస్తరణ.
- గ్రామీణ ప్రాంతాలలో అమలు చేసే పథకాలకు సామాజిక ఆడిట్ విధానం అమలు.
- అన్ని గ్రామపంచాయితీల కార్యకలాపాల డిజిటలైజేషన్.
- మేజర్ గ్రామ పంచాయితీలలో గ్రంథాలయాల ఏర్పాటు.
- 50 లక్షల మంది ఉపాధి హామీ కార్మికులకు ఉదయం అల్పాహారం, 8500 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లకు వేతనాలు పెంపు.
- ప్రతి గ్రామంలో సకలజనుల కోసం శ్మశానవాటిక ఏర్పాటు.

## ◆ ఐటి రంగం

- 5 వేల కోట్ల రూపాయలతో వెంచర్‌కాపిటల్ ఫండ్ ఏర్పాటు చేసి స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం.
- ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఖమ్మంలలో ఐటి ఇంక్యుబేటర్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ఐటి విస్తరణకు కృషి.
- రాష్ట్రంలోని జనగామ, భువనగిరి, సూర్యాపేట, సిద్దిపేట, మంచిర్యాల, సంగారెడ్డి, కామారెడ్డి, వనపర్తి, నిర్మల్, రామగుండం, మంచిర్యాల, తాండూర్, జగిత్యాల తదితర తృతీయశ్రేణి పట్టణాలలో బి.పి.ఒలను ప్రోత్సహించడం ద్వారా సాధారణ డిగ్రీ విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పన.
- ఐటి సిబ్బంది జీతభత్యాలు, పనిప్రదేశంలో వేధింపులు,ఇతర ఉద్యోగి సంబంధ సమస్యల పరిశీలనకు ఐటి ఉద్యోగస్థుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఉద్యోగభద్రత కల్పన.
- హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు అన్నివైపులా ఐటి రంగ విస్తరణ.
- రాష్ట్రానికి మరిన్ని అంతర్జాతీయ ఐటి సంస్థలను ఆకర్షించి దేశంలోనే తెలంగాణను నెంబర్ –1 ఐటి కేంద్రంగా తీర్చిదిద్దడం. తద్వారా రాష్ట్ర ఆదాయ వనరులను పెంచడమే కాకుండా యువతకు ఉపాధిఅవకాశాలను మెరుగుపరుస్తాం.
- 200 కోట్ల ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి దేశ విదేశాలలో పేరుగాంచిన వెంచర్ కేపిటలిస్టులను ఆకర్షించి రాజధానిలో వారికి కార్యాలయాల ఏర్పాటుకు అవకాశం. తద్వారా ఔత్సాహిక ఐటి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి ఐటి ఉద్యోగాల పెంపునకు కృషి.
- ఐటి ఉద్యోగులకు యోగా కేంద్రాలు. మహిళా ఉద్యోగుల భద్రతకు పటిష్టమైన చర్యలు
- 30 శాతం ఐటి ఉత్పత్తులను స్టార్టప్‌లు, ఎం.ఎస్.ఎం.ఇల నుంచి సేకరించే ఏర్పాటు

## ◆ కళలు,భాష, సంస్కృతి

కళలు, భాష, సంస్కృతి జీవితంలో భాగం. కళలు, సంస్కృతికి తెలంగాణ నిలయమైనా కూడా దురదృష్ట వశాత్తు గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యధోరణి కారణంగా కళాకారులకు తగిన గుర్తింపు లేకుండా పోయింది. నిజమైన కళాకారులు గుర్తింపునకు నోచుకోలేక పోయారు. తెలంగాణా కళలకు, కళాకారులకు గుర్తింపునిచ్చి వారిని గౌరవించుకునే విధంగా, కళాకారులను ప్రోత్సహించేవిధంగా, సాంస్కృతిక వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకుపోయే విధంగా భారతీయజనతాపార్టీ కింది చర్యలను ప్రతిపాదిస్తున్నది.

- సెప్టెంబర్ 17 తెలంగాణా విమోచన దినాన్ని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహణ.
- నిజాం కాలం నాటి రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటం నుంచి, రాష్ట్ర అవతరణ వరకు జరిగిన పోరాటాలను,త్యాగాలను పాఠ్యాంశాలుగా చేర్చడం.
- వృద్ధ కళాకారులకు నెలకు రూ3000 పెన్షన్.
- పరకాల, బైరాన్‌పల్లి తదితర తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమ కేంద్రాలను స్ఫూర్తి కేంద్రాలుగా తీర్చిదిద్దడం.
- రాష్ట్రంలో నివసిస్తున్న మళయాళి,తమిళ, కన్నడ,మరాఠీ, గుజరాతీ, పంజాబి, బెంగాలి, ఒరియా,హిందీ, తదితర భాషలు మాట్లాడే వారి సంక్షేమం కోసం లింగ్విస్టిక్ బోర్డు ఏర్పాటు. రూ100 కోట్ల కేటాయింపు.
- కైలాస్ మానస సరోవర్‌యాత్ర, కాశీ, పూరీ క్షేత్రాల సందర్శనకు సీనియర్ సిటిజన్లకు సబ్సిడీ.
- హిందూ ధార్మిక పరిషత్‌ను మరింతగా పటిష్టపరిచి దాని ద్వారా దేవాలయాల నిర్వహణ.
- దేవాలయ భూములను కాపాడడానికి ప్రత్యేకకమిషన్. వివాదాలలో ఉన్న ఆలయభూముల పరిరక్షణకు ప్రత్యేక కోర్టులు
- సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు, సంస్కృత భాషాభివృద్ధికి తోడ్పాటు.
- పండుగలు, ఉత్సవాల సమయంలో ప్రయాణికులపై విధిస్తున్న అదనపు సర్‌చార్జిల ఎత్తివేత. గ్రామదేవతలు, ఆలయాలలో పూజలు నిర్వహించే వారిని పూజారులుగా గుర్తింపు.నెలకు 3,000రూపాయల గౌరవభృతి.
- శిధిలమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు.
- ప్రతి ఏటా ఉత్సవాలు, పండగల సమయంలో లక్ష మందికి గోవుల వితరణ.
- ప్రతి మండలంలో ఐదు ఎకరాలలో గో సేవా కేంద్రం ఏర్పాటు.
- వృద్ధ కళాకారులకు నెలకు రూ3000 పెన్షన్.
- తెలుగు యువ రచయితలకు ప్రోత్సాహకాలు.
- తెలుగు సాహిత్యాన్ని ఇతర భాషలలోకి అనువదించేందుకు చర్యలు.
- ఇతర భాషలలోని గొప్ప సాహిత్యాన్ని తెలుగుభాషలోకి అనువదించేందుకు చర్యలు.
- అన్ని కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లను తెలుగుభాషలో కూడా ఉండేట్టు చర్యలు.
- తెలుగు భాషాభివృద్ధి సంస్థ ఏర్పాటు. బాచుపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయ అభివృద్ధి

- తెలుగు సాహిత్యాన్ని డిజిటల్ రూపంలో అందించడం.
- డబ్బు లేదా ఇతర రకాల ప్రలోభాలకు గురిచేసి బలవంతపు మతమార్పిడులు జరగకుండా చట్టం తీసుకు వస్తాం.
- రాష్ట్రప్రభుత్వం అధికారిక పండగలు, ఉత్సవాలు, జాతరల నిర్వహణకోసం ఒక రాష్ట్రస్థాయి బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా మౌలిక సదుపాయాల కల్పించడం.
- తక్కువ ఆదాయం గల ఆలయాలలోని పూజారులకు నెలకు రూ6000 గౌరవభృతి.
- ప్రతిజిల్లాలో సంప్రదాయ కళారూపాల పరిరక్షణ కేంద్రాలు ఏర్పాటు.
- రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన కళాకారులకు ఆర్టీసీ ప్రయాణంలో 50 శాతం ప్రయాణ రాయితీ.
- కళాకారుల కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆరోగ్య బీమా.
- కళాకారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల మంజూరు
- కళల అభివృద్ధికి శిక్షణ సంస్థల ఏర్పాటు
- అన్ని గ్రామాలకు ఉచితంగా సంగీత వాయిద్య పరికరాల సరఫరా. విద్యార్థులకు శిక్షణనిచ్చే బాధ్యతను గ్రామాలలోని పాఠశాలలకు అప్పగించి,ఆయా రంగాల కళాకారుల సేవల వినియోగం.

## ◆ పర్యాటక రంగ అభివృద్ధి

- టెంపుల్ టూరిజం, నేచర్ టూరిజం, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి చర్యలు.
- తెలంగాణా రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన పర్యాటక ప్రదేశాలను గుర్తించి వాటి అభివృద్ధికి చర్యలు.
- టూరిజం పాకేజిలలో రాయితీ.
- పర్యాటక ప్రాంతాలలో స్థానిక యువతకు ఉపాధికి వీలుగా శిక్షణ.

## ◆ పట్టణాభివృద్ధి

- హెచ్.ఎం.డి.ఎ పరిధితో సహా అన్ని నగరాలు, పట్టణాలలో నిర్మాణ అనుమతులకు సింగిల్ విండో వ్యవస్థ.
- గ్రామ కంఠంలోని స్థలాలకు చట్టబద్ధతతో రికార్డుల తయారీ.
- ప్రభుత్వ భవనాలలో ఆటోమేటిక్ కార్ పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు.
- "పాత ఆటో ఇవ్వండి కొత్త ఆటో పొందండి" అనే నినాదంతో పర్యావరణ హిత స్వచ్ఛ వాహనాలకు ప్రోత్సాహం. పర్యావరణ పరిరక్షణకు 15 సంవత్సరాలు దాటిన ఆటోలు, పాఠశాల వ్యాన్‌లు తదితర ప్రజారవాణాకు సంబంధించిన వాహనాల మార్పిడి.
- మూడు లక్షలకు పైబడిన జనాభా గల పట్టణాలలో పైపులైను ద్వారా గ్యాస్ సరఫరా.
- రాగల ఐదు సంవత్సరాలలో మంచినీటిసరఫరా, రోడ్ల నిర్మాణం, మురుగునీటి పారుదల వ్యవస్థ ఆధునీకరణపై ప్రత్యేకశ్రద్ధ.
- ప్రతి పట్టణ,నగర స్థానిక సంస్థలో మౌలిక సదుపాయాల నిర్వహణకు టాస్క్‌ఫోర్సు ఏర్పాటు.
- ప్రతిజిల్లాలో ఎకోపార్కు ఏర్పాటు.

- ప్రతిరోజూ మంచినీటి సరఫరాకు చర్యలు.
- నీటి వృధాను అరికట్టేందుకు నీటిపొదుపు చట్టాలు.
- భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు చర్యలు.
- పట్టణాలు, నగరాలలో ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపరచడానికి చర్యలు.
- పార్కుల అభివృద్ధి,కాలుష్యరహిత నగరాలు, పట్టణాల అభివృద్ధి.
- పట్టణాలలో బిగ్‌డాటా తదితర వాటిని ఉపయోగించి స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థకు రూపకల్పన.
- మినీ బస్సు సదుపాయాన్ని అమలు చేసి నగరాలలో నలుమూలలకూ బస్సు సేవలు.
- యాచకుల పునరావాసానికి చర్యలు.

## ◆ గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి

- హెచ్.ఎం.డి.ఎ. మాస్టర్ ప్లాన్‌ను రైతులు, ప్రజలకు అనుకూలంగా మార్పు.
- అన్ని బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ఇంటింటికి ప్రతి రోజూ మంచినీరు.
- గోదావరి నీటిని మరో రెండు దశలలో 20 టిఎంసిల మేరకు తరలింపు.
- జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్‌ను జనసందోహం లేని ప్రాంతానికి తరలింపు,చెత్త డంపింగ్ వికేంద్రీకరణ.
- హైదరాబాద్ నుంచి తాండూరు,కామారెడ్డి, జనగామ,నల్లగొండ, జడ్చర్లవరకు ఎం.ఎం.టి.ఎస్ సదుపాయం పొడిగింపు.
- పుట్టంగండి వద్ద శాశ్వత పంపింగ్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా నాగార్జున సాగర్‌లో 500 అడుగుల లోతు నుంచి నీటి తరలింపు ఏర్పాటు.
- మురుగునీటి ట్రీట్‌మెంట్ వ్యవస్థను వికేంద్రీకరించి అన్ని ప్రాంతాలలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటు.
- మెట్రోరైలు సదుపాయాన్ని పటాన్‌చెరు,సూరారం, కొంపల్లి, అల్వాల్, ఇసిఐఎల్, బిఎన్‌రెడ్డి నగర్, తుక్కుగూడ, రాజేంద్రనగర్ ప్రాంతాలకు విస్తరణ.
- రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం మౌలాలి, శేరిలింగంపల్లి వద్ద టెర్మినల్స్ ఏర్పాటు.
- జనసమ్మర్థం గల ప్రాంతాలలో స్కైవాక్‌ల నిర్మాణం.
- జీడిమెట్ల,ఐడిఎ బల్లారం,పటాన్‌చెరు, నాచారం, మల్లాపూర్, కాటేదాన్,బంతపల్లి,కాజిపల్లి,మేడ్చల్ పారిశ్రామిక వాడలలో మరిన్ని పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి కేంద్రాలు.
- అల్వాల్, నాచారం, కాప్రా, ఉప్పల్, పాక్స్‌సాగర్, గాజులరామారం, ప్రగతి నగర్, సూరారం, బాలాపూర్, జిల్లెలగూడ, తుర్కయాంజల్,లింగంపల్లి, చందానగర్, రాజేంద్రనగర్, మైలార్ దేవులపల్లి, చెరువులను మినీట్యాంక్‌బండ్‌లుగా అభివృద్ధి.
- మూసీ రివర్ బేసిన్ అథారిటీ ఏర్పాటు చేసి మూసీ నది ప్రక్షాళన.
- ఔటర్ రింగ్‌రోడ్ పరిధిలోని 500పైగా చెరువులు,కుంటల పరిరక్షణ.
- ప్రభుత్వ, శిఖం, అటవీభూములను కాపాడి ప్రజోపయోగం కోసం పరిరక్షణ.

- వంద రోడ్ కూడళ్ల వద్ద ఫ్లైఓవర్లు నిర్మాణం.
- నగరం నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు వరకు అన్ని జాతీయ, రాష్ట్ర రహదారులను 6,8 లేన్ల రేడియల్ రోడ్లుగా అభివృద్ధి.
- భవన నిర్మాణ సామగ్రి నిల్వకు ఔటర్ రింగ్ రోడ్డువద్ద స్థలం కేటాయింపు.
- సంగారెడ్డి, చేవెళ్ల, షాద్‌నగర్, మాల్, చౌటుప్పల్, భువనగిరి, ప్రజ్ఞాపూర్, తూప్రాన్, నర్సాపూర్ వరకు సబర్బన్ బస్సుల పొడిగింపు.

## ◆ గృహనిర్మాణం

- ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 2022 నాటికి ఇళ్లులేని వారందరికీ ఇళ్ల నిర్మాణం
- రాజీవ్ గృహకల్ప,ఇందిరమ్మ, వాంబే పథకాల ద్వారా నిర్మించిన కాలనీలలో ఖాళీగా ఉన్న దాదాపు 25,000 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయింపు, మంచినీరు, డ్రైనేజ్, రోడ్డు,రవాణా తదితర మౌలిక వసతుల ఏర్పాటు.
- అసంపూర్తిగా ఉన్న దాదాపు 20,000 రాజీవ్ స్వగృహ ఇళ్లను పూర్తిచేసి, కార్మికులు, ఉద్యోగులు, మధ్యతరగతి వారికి చౌకధరలకు కేటాయింపు.
- బి.పి.ఎల్ కుటుంబాలకు సిమెంట్ సబ్సిడీ.

## ◆ పర్యావరణం

- విద్యుత్ వాహనాల కొనుగోలుకు సబ్సిడీ.
- ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక విధానం.
- 15-20 సంవత్సరాలు వాడిన వాణిజ్య వాహనాలపై నిషేధం
- హానికర ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం.
- నదులలో వ్యర్థాలను పారబోయడంపై నిషేధం.
- చెత్తనుంచి ఇంధన తయారీ ప్లాంట్ల ఏర్పాటు.
- ప్రజారవాణా బస్సులను సిఎన్‌జి విధానంలోకి మార్పు.
- ప్రభుత్వ భవనాలపై సౌర పలకల ఏర్పాటు, విద్యుత్ ఉత్పత్తి.
- హరిత భవనాలకు ప్రోత్సాహం
- పెద్ద పార్కుల అభివృద్ధి, జీవ వైవిధ్యంకాపాడేందుకు చర్యలు
- హరిత హారం కింద ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, దోమల నివారణకు ఉపయోగపడే మొక్కల పెంపకం.
- హైదరాబాద్, ఇతర పట్టణాలలో ఓపన్ స్పేస్ పాలసీ అమలు.
- అడవుల అభివృద్ధి, వన్యప్రాణి సంరక్షణకు చర్యలు.
- రాష్ట్రంలోని వివిధ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల అభివృద్ధి.

## ◆ క్రీడారంగం

- క్రీడా రంగంలో తెలంగాణ వెనుకబాటును భారతీయ జనతాపార్టీ అర్థం చేసుకుంది. క్రీడలను విద్యాభ్యాసంలో అంతర్భాగం చేసి ప్రాథమిక విద్య దశనుంచే విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి వారి ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణనిచ్చి మంచి క్రీడాకారులను తయారు చేయడానికి ఈ క్రింది పథకాలు ప్రతిపాదిస్తున్నాం.
- వెయ్యికోట్ల రూపాయలతో తెలంగాణా క్రీడా నిధిని ఏర్పాటు చేసి క్రీడా రంగ అభివృద్ధితోపాటు వెయ్యిమంది క్రీడాకారులకు సంవత్సరానికి మూడు లక్షల రూపాయలనుంచి ఐదు లక్షల రూపాయల వరకు స్కాలర్‌షిప్ మంజూరు.
- జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు భృతి.
- ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- క్రీడాప్రాంగణాలు కలిగిన పాఠశాలలు, కళాశాలలకు మాత్రమే అనుమతులు.
- క్రీడల సమయంలో గాయపడిన జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు ఐదు కోట్ల రూపాయలకు బీమా పరిహారం.
- జాతీయ స్థాయి క్రీడలలో శిక్షణ సందర్భంగా క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు
- మార్షల్ ఆర్ట్స్‌లో జాతీయ అవార్డులు పొందిన వారికి క్రీడాకోటాలో రిజర్వేషన్లు అమలు.
- రాష్ట్రంలో ఐదు ప్రపంచస్థాయి క్రీడా కేంద్రాలను హాస్టల్ వసతితో ఏర్పాటు.
- ప్రతి క్రీడకు జిల్లా స్థాయిలో కోచ్‌ల నియామకం.
- మండలస్థాయిలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు,కోచ్‌ల నియామకం.
- గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం.
- జిల్లాస్థాయిలో క్రీడాకారులకు వసతితో కూడిన ఒలింపిక్ భవనాలు, స్పోర్ట్స్ హాస్టళ్ల నిర్మాణం.
- కోచ్‌లను పూర్తి స్థాయి ఉద్యోగులుగా గుర్తించి, సరైన వేతనాల చెల్లింపు.
- ప్రతి మండలంలో కమ్యూనిటీ క్రీడా,యోగా కేంద్రం.
- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రం హైదరాబాద్‌లో ఏర్పాటుకు కృషి.
- పాఠశాలలు, కళాశాలల్లో ప్రతి సంవత్సరం వివిధ క్రీడలకు సంబంధించి క్రీడాకారుల ఎంపిక.
- ప్రతిపాఠశాలలో పి.ఇ.టి నియామకం.
- క్రీడా సంఘాలలో క్రీడాకారులు మాత్రమే పదాధికారులుగా ఉండడానికి చట్టసవరణ.
- శాఖలవారీగా క్రీడాకారులకు ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్లు.

## ◆ చలనచిత్ర రంగం

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్, టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు.
- ప్రతి తెలంగాణ సినిమాకు 50 లక్షల రూపాయల సబ్సిడీ.
- రాష్ట్రంలోని థియేటర్లన్నీ తెలంగాణ సినిమాలకు, చిన్న సినిమాలకు వంతులవారీగా కేటాయింపు.

- పట్టణాలు, నగరాలలో మినీ థియేటర్లను నిర్మించి చిన్న చిత్రాల ప్రదర్శనకు, ఫిల్మ్‌క్లబ్‌ల ప్రదర్శనలకు ప్రోత్సాహం.
- తెలంగాణ సినిమాలకు వినోదపన్ను పూర్తిగా మినహాయింపు.
- షూటింగ్‌లకు లోకేషన్లు ఉచితంగా కేటాయింపు.
- సినీ కార్మికుల సంక్షేమం కోసం సినీ వర్కర్స్‌యాక్ట్ అమలు.
- ఫిలిం, టెలివిజన్, థియేటర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు తగినన్ని నిధుల కేటాయింపు.
- రంగస్థలం, టెలివిజన్ రంగాలను తిరిగి కార్పొరేషన్ పరిధిలోకి చేర్పు.
- అర్హులైన సినీ కార్మికులందరికీ ఇళ్లకేటాయింపు.
- తెలుగు సినిమా పేర్లు కలిగిన చిత్రాలకు సబ్సిడీ.
- జూనియర్ ఆర్టిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు.

## ◆ శాంతి భద్రతలు

- రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కీలక ప్రాంతాలలో నిఘా కెమెరాల ఏర్పాటు.
- వివిధ రకాల మాఫియా ముఠాలు, అరాచక,అసాంఘిక, తీవ్రవాద శక్తులను ఉక్కుపాదంతో అణిచివేత.
- రొహింగ్యాలు, బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను గుర్తించి వారిని వారి దేశాలకు తిప్పిపంపించేందుకు చర్యలు.

## ◆ బాలల సంక్షేమం

- బాల కార్మికుల వ్యవస్థను సమూలంగా నిర్మూలన.
- తక్షణమే బాలల హక్కుల కమీషన్ ఏర్పాటు, బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు.

## ◆ మద్యం విధానం

- బిజెపి మద్యాన్ని ఒక ఆదాయ వనరుగా పరిగణించదు. మద్యం అమ్మకాలను, అమ్మక సమయాలను నియంత్రించడం.
- ఒక్క బెల్టు షాపు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు.

**కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం**

**బిజెపిని గెలిపిద్దాం**

**సుపరిపాలనను స్వాగతిద్దాం**


BJP


వ్యవసాయ రంగానికి పెద్దపీట
విద్యారంగం అభివృద్ధి
వెనుకబడిన తరగతుల సంక్షేమం
సాంఘీక సంక్షేమం
మౌలిక వసతుల కల్పన
గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర ప్రణాళిక
అందరికీ ఆరోగ్యం
కార్మిక సంక్షేమం
పరిశ్రమల పెంపు
మహిళా సాధికారత
గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
క్రీడలకు ప్రోత్సాహం
నదీజలాల సద్వినియోగం
పట్టణాభివృద్ధి కోసం ప్రణాళిక
యువత ఉపాధి
ఉద్యోగుల సంక్షేమం
BJP
Bharatiya Janata Party
Telangana State